సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# ఆదివారం అనుబంధం

31.08.2025



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
31.08.2025
ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

భారత దేశంలో నిర్దిష్ట ఆదాయ పరిమితికి సంపాదిస్తే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. గతంలో చాలా తక్కువ ఆదాయం పైన కూడా టాక్స్ పడేది. కానీ ఇటీవలి 2 బడ్జెట్ల సందర్భంగా వారికి ఊరట కల్పించింది కేంద్రం. పన్ను పరిమితిని పెంచింది. పన్ను చెల్లించాలంటే ఐటీ రిటర్న్ దాఖలు చేయాలి. సెప్టెంబర్ 15 ఐటీ రిటర్న్ ఫైల్ చేయడానికి ఆఖరు తేదీ. కాబట్టి త్వరపడాలనితెలుస్తోంది. మీరు ఈ విషయంలో చెప్పగలరా? సార్

**– మండపురం ఇందిరాబాల, చిత్రావతి, విజయవాడ**

అవును ఇందిర గారూ.. ఇప్పటికీ దాదాపు 3 కోట్ల మందికిపైనే టాక్స్ రిటర్న్ ఫైల్ చేశారు. ఇంకా సగం మంది చేయాల్సి ఉంది. 15 రోజులే ఉన్న నేపథ్యంలో.. చివరి వరకు చూడొద్దు. పత్రాలు అన్నీ దొరక్కపోవచ్చు. ఇంకా తప్పులు జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంత తొందరగా పూర్తి చేయడం మేలు. ఫారం –16: ఐటీఆర్ కు సంబంధించి ఇది అత్యంత కీలకమైన డాక్యుమెంట్ అని చెప్పవచ్చు. దీనిని మీరు పనిచేసే కంపెనీ జారీ చేస్తుంది. ఇక్కడ ఒక ఆర్థిక సంవత్సరంలో మీ వేతనం, ఇతర అలవెన్సులు, మినహాయింపులు, టిడిఎస్ ఇలా అన్ని వివరాలు ఉంటాయి. ఐటీ రిటర్న్ దాఖలు చేయడంలో ఫారం– 26 ఏఎస్ కూడా ముఖ్యమైన డాక్యుమెంట్ అని చెప్పొచ్చు. ఇక్కడ టాక్స్ రిటర్న్ ఫైల్ చేసే వ్యక్తికి వచ్చినటువంటి పలు ఆదాయాలు, టీడీఎస్ వంటి వివరాలతో ఉంటుంది. ఇక ఏఐఎస్‌లో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి.. పూర్తి సమాచారం ఉంటుంది. ఇన్‌కంటాక్స్ ఇ– ఫైలింగ్ వెబ్‌సైట్ నుంచి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

క్యాపిటల్ గెయిన్స్: మీరు షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ లేదా ఇతర ఆస్తుల్ని విక్రయిస్తే సదరు రాబడి గురించి కూడా ఐటీ రిటర్న్‌లో పేర్కొనాలి. స్టాక్ బ్రోకర్ లేదా ఫండ్ హౌస్ నుంచి ఈ స్టేట్మెంట్ పొందొచ్చు. బ్యాంక్ స్టేట్మెంట్స్, వడ్డీ సర్టిఫికెట్స్: మీరు బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇతర వేటిల్లోనైనా చేసే డిపాజిట్లపై వడ్డీ వస్తే దీనిని కూడా పేర్కొనాలి. దీని కోసం వడ్డీ సర్టిఫికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇంకా బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్స్ కూడా డౌన్ లోడ్ చేసుకొని రెడీగా ఉండాలి.

టాక్స్ సేవింగ్స్ ఇన్వెస్ట్‌మెంట్స్: మీరు పాత పన్ను విధానం కింద ఫైల్ చేయాలనుకుంటే.. ఇక్కడ కొన్ని మినహాయింపులు ఉంటాయి. వివిధ పెట్టుబడులు, ఖర్చులకు ఆధారాలు చూయించాలి. ఇందుకోసం అన్ని రశీదులు, పత్రాల్ని మీ దగ్గర పెట్టుకోవాలి. పలు సెక్షన్ల కింద మినహాయింపుల్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఫారెన్ ఇన్‌కం– విదేశాల్లో ఆస్తులు లేదా అక్కడి నుంచి ఆదాయం పొందుతున్నట్లయితే ఐటీఆర్‌లో దీనిని ప్రస్తావించాల్సి ఉంటుంది. రిటర్న్ ఫైలింగ్‌లో తప్పుల్లేకుండా ఉండాలంటే.. వీటికి సంబంధించిన డాక్యుమెంట్స్ రెడీ చేసుకోండి. వీటితో పాటుగా.. మీ ఆధార్ కార్డు, పాన్ కార్డు సహా బ్యాంక్ అకౌంట్ వివరాల్ని కూడా దగ్గర ఉంచుకోవాలి. టాక్స్ రిఫండ్ కోసం బ్యాంక్ అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వంటివి అవసరం పడతాయి. ఇవన్నీ దగ్గర ఉంచుకుంటే.. ఈజీగా ఐటీ రిటర్న్ ఫైలింగ్ చేసేయొచ్చు. ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

తెలుగు రాష్ట్రాలకు వర్షాలు వీడటం లేదు. భారీ వర్షాలతో పలు ప్రాంతాలు జల దిగ్బంధనంలో చిక్కుకున్నాయి. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ మరో బిగ్ అలర్ట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో రెండు అల్ప పీడనాలు ఏర్పడనున్నాయి. ఈ ప్రభావంతో మరో సారి భారీ వర్షాలు తప్పవని అంచనా వేస్తోంది. మీరే మంటారు

**– వీరమాచీనేనీ వెంకటరావు, కామారెడ్డి.**

అవును వెంకట్‌గారూ... కామారెడ్డితో పరిస్థితి క్రమేణా మెరుగవుతోంది. తాజా అల్పపీడనాలతో ఏపీలోని పలు జిల్లాలకు భారీ వర్ష హెచ్చరికలు జారీ అయ్యాయి. బంగాఖాతంలో వరుస అల్పపీడనాలు ఏర్పడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని విపత్తుల నిర్వహణ శాఖ వెల్లడించింది. సెప్టెంబర్ 3 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... ఆ తరువాత అది పశ్చిమ వాయవ్య దిశగా పయనించి, సెప్టెంబర్ 5 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. సెప్టెంబర్ రెండో వారంలో వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్ప పీడనమూ ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీంతో, వచ్చే మంగళ.. బుధవారాల్లో రాష్ట్రంలోని ఉత్తర కోస్తాలోని పలు ప్రాతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు. వాతావరణ శాఖ అంచనాల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏపీలో ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వర్ష బీభత్సానికి రహదారులు కొట్టుకుపోయాయి. వాగులు, నదులు, చెరవులు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులకు భారీగా వరద ప్రవహిస్తుంది. అల్పపీడన ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద ఉధృతి పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భద్రాచలం వద్ద ప్రస్తుతం 46.8 అడుగులు నీటిమట్టం ఉంది. కూనవరం వద్ద 18.10 మీటర్లు, పోలవరం వద్ద 11.71 మీటర్లు, ధవళేశ్వరం వద్ద ఇన్–ఔట్ ఫ్లో 7.99 లక్షల క్యూసెక్కులుగా ప్రవాహిస్తుంది. ఈ నేపథ్యంలో ఇవాళ(శనివారం) మొదటి హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు వెల్లడిచారు. సహాయక చర్యలకు ఆరు ఎస్ఆర్‌పిఎఫ్ బృందాలను సిద్ధం చేసారు. కృష్ణానది వరద ప్రవాహం నిలకడగా ఉంది.

## లెజెండ్

# విలువల కోసం పాటు పడిన ధీరుడు



**( రామకిష్టయ్య సంగన భట్ల... 9440595494)**

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి , తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్దమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందిన మానవతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్దులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్యమంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినారాయన. ధనిక జమీందారీ కుటుంబంలో జన్మించినా , వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయి గా నిలిచి పోయా మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లో ని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుంబంలో లు జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను , దర్భాంగా లో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 – 51 మధ్య మాధేపురా లో జీతం లేకుండా స్వచ్చందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లో ని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజకవర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనా రిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి నవ్నం మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని ఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నా రాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించడానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు హెుంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపించడంలో వెనకాడలేదు . కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడి తో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వాసం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. “ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని” స్పష్టం చేసిన ధీశాలి. నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోహిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది సాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన జయ ప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 1977లో జనతా పార్టీ పక్షాన లో కసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు . ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు . ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా , సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వరాల సమానత్వాన్ని ఆయన స్వప్న అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీ సీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కృపి చేశారు . 1979 జనవరి 1 న నా సిరి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా , మండల్ చైర్మన్ గా, 1980 డిసెంబర్ 31న నివేదిక అందజేశారు . అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరా దనే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎన్ని, ఎస్బీ లతో కలిపి 49 శాతం ఉండేలా బికినీలకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక హెూ గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది.

1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు లో భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలు మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపురానిది, చారిత్రక మైనది.

మండల్ జయంతి సందర్భంగా వెనక బడిన వర్గాల మార్గ దర్శకులైన మండ ల్ జయంతి వేడుకలు నిర్వహిస్తూ , ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.

## పాఠకుల లేఖలు




### ముఖచిత్ర కథనం

వినాయక చవితి వ్రతకల్పం ఈ ఆదివారం అనుబంధంగా అందించిన మీకు ధన్యవాదాలు. రచయితకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**

**– లింగమనేని రాజేష్, అనపర్తి**

**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**

**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**

**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

## నవకవిత్వం

### జయహో వినాయక



జయహో వినాయక
జయ జయహో వినాయక
వినాయక చవితి పర్వదినంబు
శుభ వేళ వందనం! అభివందనం!
హేరంభ గణపతి వందనం
విద్యా వినాయక వందనం
విశ్వశాంతి కి కృషి చేసే
విశ్వ గణపతి వందనం
ఉండ్రాళ్ళ నైవేద్యం స్వీకరించు
భక్తి తో పూజలు అందుకో స్వామీ
మమ్మల్ని చల్లగా కాపాడు గణ నాధా
శ్రీ గణ నాయకా విశ్వ వినాయక వందనం
కోరిన వరాలు ఇచ్చే కొండంత గణపతి
అందర్నీ ఆశీర్వదించే కాణిపాకం గణపతి
తెలుగింటి కలకలలాడే కైలాస గణపతి
వందనం ! అభివందనం !
శ్రీ వినాయక వందనం !
జయహో వినాయక
జయ జయహో వినాయక !

**ఎల్. ప్రఫుల్ల చంద్ర 6300546700.**

### అహం



అహం అణువంతయినా
అనుబంధాన్ని విచ్ఛిన్నం చేస్తుంది
అణుబాంబంత !
'నేను' అంటే అహం
నేనున్నాను అంటే ఆత్మీయం!!

నేను అనుకున్న హిట్లర్
నియంత అయ్యాడు లోకానికి!
మన అనుకున్న థెరీసా
మదర్ అయింది మనందరికీ!!

రవి కిరణం అనుకుంటుందా
నేను లేక జీవం లేదని!
నిజానికి ఏ జీవైనా బ్రతుకుతుందా
సూర్యరశ్మి లేకుండా!!

'నే నే' అనుకున్న వారంతా ఎక్కడా?
కాలగర్భంలో కలిసి పోయారు!
మనం అనుకున్న వారు
మహాత్ములయ్యారు
నింగిన ధ్రువతారలయ్యారు!!

**జగ్గయ్య.జి**
**9849525802**

# బై వన్ గెట్ వన్ - నిజంగా లాభమేనా?

నేటి వ్యాపార ప్రపంచంలో వినియోగదారులను ఆకర్షించడానికి, అమ్మకాలను పెంచుకోవడానికి కంపెనీలు ఎన్నో వినూత్న మార్గాలను అనుసరిస్తున్నాయి. వాటిలో అత్యంత ప్రాచుర్యం పొందిన, ఆకర్షణీయమైన పథకం 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' ( బై వన్ గెట్ వన్ ) ఇది వినియోగదారుల దృష్టిని తక్షణమే ఆకట్టుకుంటుంది. ఒక వస్తువు ధరకే రెండు వస్తువులు లభిస్తున్నాయనే భావన వినియోగదారులలో ఒక రకమైన ఆనందాన్ని, లాభపడ్డామనే సంతృప్తిని కలిగిస్తుంది. అయితే ఈ పథకం కేవలం ఒక సాధారణ ఆఫర్ మాత్రమే కాదు. దీని వెనుక ఉన్న ఆర్థిక, మానసిక, వ్యాపార వ్యూహాలను లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఈ పథకం నిజంగా వినియోగదారులకు లాభదాయకమా లేక అది ఒక తెలివైన మార్కెటింగ్ మాయాజాలమా అనేది మనం అర్థం చేసుకోవాలి.




**వినియోగదారుల మనస్తత్వంపై ప్రభావం–** ఆకర్షణ నుండి అపోహ వరకు: వినియోగదారుల మనస్తత్వంపై ఈ పథకం చూపే ప్రభావం చాలా బలంగా ఉంటుంది. ఒక వస్తువును కొంటే మరొకటి ఉచితంగా వస్తుందంటే అది ఒక గొప్ప ఒప్పందంగా, అదృష్టంగా అనిపిస్తుంది. ఈ భావన, వినియోగదారులను తక్షణమే కొనుగోలు చేయడానికి ప్రేరేపిస్తుంది. ఉదాహరణకు బట్టల దుకాణంలో ఒక షర్ట్ కొంటే మరొకటి ఉచితం అనగానే, వినియోగదారులు ఆ షర్ట్ నాణ్యత, ధర గురించి అంతగా ఆలోచించకుండానే, 'రెండు వస్తువులు లభిస్తున్నాయి కదా' అని కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతారు. ఈ మానసిక ప్రేరణ, కొన్నిసార్లు వారికి నిజంగా అవసరం లేని వస్తువులను కూడా కొనేలా చేస్తుంది. ఇక్కడ ప్రధానమైన ప్రశ్న ఏంటంటే మనం ఒక వస్తువును కేవలం దాని అవసరం కోసమే కొంటున్నామా, లేక ఉచితంగా వస్తున్న రెండవ వస్తువు కోసం కూడా కొనుగోలు చేస్తున్నామా? చాలా సందర్భాల్లో, రెండవదే నిజం. ఈ మానసిక ఉచ్చులో పడి అనవసరమైన ఖర్చులకు పాల్పడుతుంటారు.

**వ్యాపార సంస్థల వ్యూహాలు:** వ్యాపార సంస్థలకు 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' అనేది ఒక బలమైన వ్యూహం. ఈ పథకం ద్వారా ఒక వస్తువు అమ్మకం ద్వారా వచ్చే లాభాన్ని కొంత తగ్గించుకుని మొత్తం అమ్మకాలను గణనీయంగా పెంచుకోవచ్చు. దీనివల్ల నిల్వలో ఉన్న సరుకు త్వరగా అమ్ముడుపోతుంది. ముఖ్యంగా, త్వరగా గడువు ముగిసే ఆహార పదార్థాలు, ఫ్యాషన్ పోకడలు మారే దుస్తులు వంటి వాటికి ఇది చాలా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఈ పథకం ద్వారా కొత్త వినియోగదారులను ఆకట్టుకుని మార్కెట్లో తమ బ్రాండ్ పట్టును పెంచుకోవచ్చు. కానీ ఈ పథకం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం, ఉచితంగా ఇస్తున్న వస్తువు ధరను మొదటి వస్తువు ధరలోనే కలిపి వేయడం. ఉదాహరణకు సాధారణంగా ₹500 విలువ చేసే షర్టును ఈ పథకంలో ₹1,000కు అమ్మి, రెండో షర్టును ఉచితంగా ఇస్తారు. దీని వల్ల వినియోగదారుడు ₹500 ఖర్చు చేసినప్పటికీ, వాస్తవానికి ₹1,000 ఖర్చు చేసినట్లు అవుతుంది. ఈ విధంగా వ్యాపార సంస్థలు తమకు ఎలాంటి నష్టం లేకుండానే అమ్మకాలను తద్వారా లాభాలను పెంచుకుంటాయి.

**కనిపించని వ్యయాలు– నాణ్యతలో రాజీ:** ఈ పథకం వల్ల వినియోగదారుడు ఆదా చేస్తున్నాడనే భావన తరచుగా ఒక అపోహే. ఎందుకంటే చాలా సందర్భాల్లో 'ఉచితం'గా ఇస్తున్న వస్తువు నాణ్యత మొదటి వస్తువు నాణ్యతతో సమానంగా ఉండకపోవచ్చు. లేదా మొదటి వస్తువు ధరను కృత్రిమంగా పెంచి, దానిలో రెండవ వస్తువు ధరను కలుపుతారు. ఉదాహరణకు ఒక సౌందర్య సాధనాల కంపెనీ, ఒక క్రీమ్ ధరను పెంచి, దానితో పాటు ఒక షాంపూ బాటిల్ను ఉచితంగా ఇవ్వవచ్చు. కానీ, వినియోగదారుడు ఆ షాంపూ బాటిల్ను వేరే చోట తక్కువ ధరకే కొనుగోలు చేయగలడు. ఈ అదనపు వస్తువులు ఉపయోగపడకపోతే అవి కేవలం వృథాగా మిగులుతాయి. ఈ పథకాల వల్ల కొందరు వినియోగదారులు తమకు అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి ఒక టీ–షర్ట్ మాత్రమే అవసరం ఉన్నప్పటికీ ఆఫర్ వల్ల రెండు టీ–షర్టు కొనుగోలు చేస్తాడు. రెండవ టీ–షర్ట్ అతనికి అవసరం లేనిది కావచ్చు లేదా దాని రంగు, డిజైన్ నచ్చకపోవచ్చు. దీనివల్ల వస్తువుల ఉత్పత్తి, వినియోగం పెరిగి, పర్యావరణంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది.

**తెలివైన వినియోగదారుని సూత్రాలు:** ఒక తెలివైన వినియోగదారునిగా ఈ ప్రలోభానికి లొంగిపోకుండా ఉండటానికి మనం కొన్ని ముఖ్యమైన సూత్రాలను పాటించాలి. ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలని నిర్ణయించుకునే ముందు మనకు నిజంగా ఆ వస్తువు అవసరం ఉందా లేదా అని ఆలోచించుకోవాలి. అవసరం లేని వస్తువును కొనడం వల్ల మన డబ్బు వృథా అవుతుంది. కాబట్టి, ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా మన ప్రాథమిక అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు నిర్ణయం తీసుకోవాలి. ఈ ఆఫర్లో ఉండే వస్తువును వేరే షాపులలో లేదా ఆన్లైన్లో ఎంత ధరకి అమ్ము తున్నారో పరిశీలించాలి. ధరలను పోల్చి చూడడం ద్వారా మనం అసలు నష్టపోకుండా ఉండవచ్చు. ఉచితంగా వస్తున్న వస్తువు నాణ్యత మనం కొనుగోలు చేస్తున్న మొదటి వస్తువు నాణ్యతతో సమానంగా ఉండకపోవచ్చు. కొన్ని సార్లు కంపెనీలు తమ స్టాక్లో ఉన్న తక్కువ నాణ్యత గల వస్తువులను లేదా త్వరగా గడువు ముగిసిపోయే వస్తువులను ఈ ఆఫర్లలో కలిపి ఇస్తుంటాయి. అంతేకాకుండా ఈ పథకాల వల్ల అవసరం లేని వస్తువులను కొనుగోలు చేయడం, అవి వాడకుండానే పక్కన పడి ఉండటం లేదా పారవేయడం జరుగుతుంది. ఇది పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి, మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువు నిజంగా మనకు అవసరమా అని ప్రశ్నించుకోవాలి.

**తెలివైన నిర్ణయమే నిజమైన పొదుపు:** ఒక తెలివైన వినియోగదారుడు ఈ పథకాన్ని కేవలం ఒక ఆఫర్గా కాకుండా దాని వెనుక ఉన్న ఆర్థిక, వ్యాపార వ్యూహాలను కూడా గమనించాలి. మనకు నిజంగా అవసరం ఉన్నదాన్ని మాత్రమే కొనడం, ఆ వస్తువు నిజమైన విలువ ఎంత అని పరిశీలించడం, అలాగే ఉచితంగా వస్తున్న వస్తువు నాణ్యతను కూడా బేరీజు వేసుకోవడం ముఖ్యం. 'ఉచితం' అనే పదానికి ఆకర్షితులై, అవసరం లేని వస్తువులను కొని జేబుకు చిల్లు పెట్టుకోవడం కంటే, మన అవసరాలకు అనుగుణంగా, తెలివిగా కొనుగోలు చేయడం ద్వారానే మనం నిజమైన పొదుపును సాధించగలం. అత్యంత విలువైన కొనుగోలు అది మీకు అత్యంత అవసరమైనప్పుడు మాత్రమే జరుగుతుంది. అది ఉచితంగా లభిస్తున్నప్పుడు కాదు. ప్రతిసారీ ఒక ఆఫర్ మన ముందున్నప్పుడు, 'ఇది నిజంగా లాభమేనా?' అని ప్రశ్నించుకోవడమే మనల్ని తెలివైన వినియోగదారునిగా మారుస్తుంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

సూర్య
www.suryaa.com
31.08.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ

# కోడిని అరమొత్తం చేయలేము

ఒకప్పుడు ఓ ఊరిలో పెద్ద పండుగ జరిగింది. ఊరి పెద్దలు అన్నీ కుటుంబాలు ఏదో ఒకటి తెచ్చి పంచుకోవాలని చెప్పారు. ఎవరో బియ్యం తీసుకొచ్చారు, కొందరు పెరుగు, ఇంకొందరు మేకలు, కోళ్లు కూడా తీసుకొచ్చారు.



అయితే రాముడు అనే రైతు దగ్గర ఒక్క కోడి మాత్రమే ఉంది. అతని భార్య లక్ష్మి అంది

“మన దగ్గర ఒక్క కోడి ఉంది. అంతా ఇస్తే రేపు గుడ్లు పెట్టదు. ఓ పని చేద్దాంకోడిని అరమొత్తం కట్ చేసి, ఒక భాగం పండుగ వంటకి ఇద్దాం. మిగతా భాగం ఇంట్లో ఉంచుకుంటే గుడ్లు పెడుతుంది.”

రాముడు ఆశ్చర్యపోయాడు.

“అయ్యో! బతికిన కోడి మొత్తం గా ఉండాలి గానీ, అర కోడి గుడ్లు పెడుతుందా? కోడిని అర మొత్తం వంటకి ఇచ్చి, మిగతా అరమొత్తం గుడ్లు పెట్టేలా ఉంచడం అసాధ్యం. మామిడి తింటూ అదే గింజ నాటితే వెంటనే మళ్ళీ పండుతుందని అనుకోవడం”

రాముడు ఆ విషయాన్ని ఊరి పెద్దల దగ్గర చెప్పాడు. అందరూ బిగ్గరగా నవ్వారు.

కుమ్మరి అన్నాడు“అరమట్టికుండ నీళ్లు పట్టుతుందా?”

నాయుడు అన్నాడు“అరయెర్రకోత పొలాన్ని దుక్కుతుందా?”

పెద్దమనిషి చిరునవ్వుతో అన్నాడు

“రాముడు చెప్పింది నిజమే. మనం ఒకేసారి రెండు లాభాలు ఆశించడం లోభం. మనం ఇప్పుడు మాంసం కావాలంటే కోడిని వండుకోవాలి. భవిష్యత్తులో గుడ్లు కావాలంటే దాన్ని బతికించాలి. రెండూ ఒకేసారి జరగవు.”

లక్ష్మి కూడా తన పొరపాటు గ్రహించి నవ్వేసింది.

ఆ రోజు నుంచి ఊరిలో ఎవరైనా అసాధ్యమైన పనులు ఆలోచిస్తే వాళ్లు అందరూ ఇలా ఆటపట్టించేవారు:

“అరమొత్తం కోడి తెచ్చావా?”

**మండా వెంకట అప్పారావు ,(9347589272)**







# “పరువు అనే భ్రమలో అమాయకులు

గుజరాత్లో 18 ఏళ్ల అమ్మాయి తన ప్రేమ వివాహం కారణంగా తన తల్లిదండ్రుల చేతిలో ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన విని మనసు కలచివేస్తుంది. ఈ రోజుల్లో కూడా పరువు పేరుతో కూతురు, అల్లుడిని, కోడలిని, కొడుకుని హత్య చేయడం సహజం అయిపోయింది.

ఉత్తరప్రదేశ్: ఒక అమ్మాయి పొరుగువాడితో ప్రేమలో పడింది. తల్లిదండ్రులు అంగీకరించలేదు. చివరికి తండ్రే కత్తితో హత్య చేశాడు.

తెలంగాణ: కులం వేరని కారణంతో ఒక జంటను కుటుంబ సభ్యులు గ్రామమంతా చూస్తుండగానే చంపేశారు.

హైదరాబాదు: లవ్ మ్యారేజ్ చేసుకున్న అబ్బాయి, అమ్మాయి పక్కింట్లోనే ఉంటే, అమ్మాయి అన్నలు వచ్చి హత్య చేశారు.

ఇది ఒక క్రూరమైన వాస్తవం – ప్రేమలో ఉన్న ఇద్దరిని శిక్షించడం అంటే తల్లిదండ్రులు తమ సొంత పిల్లలను కూడా చంపేయడానికి వెనుకాడడం లేదు. ఈ పరిస్థితికి సైకలాజికల్ కోణంలో కొన్ని కారణాలు స్పష్టంగా కనిపిస్తాయి.

ఈ సంఘటనలు మనసును కలచివేస్తున్నాయి. పిల్లల ప్రాణాల కంటే “పరువు” ముఖ్యమా? అన్న ప్రశ్న మనందరి ముందు నిలుస్తోంది.

**1. సామాజిక పరువు (Social Prestige)**

చాలా తల్లిదండ్రులు ఇప్పటికీ “మన కులం – మన గోత్రం – మన మతం” అనే సంకెళ్లలో ఇరుక్కున్నారు. పిల్లలు వేరే కులం లేదా మతంలో పెళ్లి చేసుకుంటే అది తాము నిర్మించుకున్న సామాజిక గౌరవానికి మచ్చ అని భావిస్తారు. మనసికంగా చాలా మంది తల్లిదండ్రులు తమ పేరు, పరువు, కుల గౌరవం అంటే ప్రాణం కంటే గొప్పగా భావిస్తారు. పిల్లల వ్యక్తిగత నిర్ణయాలు తమ పేరుకు మచ్చ అని ఊహించుకుంటారు.

ఉదాహరణ: ఒక అమ్మాయి ఇంటర్ లవ్ మ్యారేజ్ చేసుకుందంటే “ఎలా మా కులంలో ఇలాంటిది జరిగింది?” అని కోపం అగ్రస్థాయికి చేరుతుంది.

2. ఐడెంటిటీ క్రైసిస్ (Identity Crisis)

– గ్రామాలు, చిన్న పట్టణాల్లో “ఇంట్లో జరిగిందే పక్కింటికి తెలిసింది” అనే పరిస్థితి ఉంటుంది.

– ఇతరుల మాటల భయం – “నీ కూతురు వేరే కులం వాళ్లతో పారిపోయిందట” అనే అపవాదు తట్టుకోలేక నేరం చేస్తారు.

తల్లిదండ్రులలో ఒక మానసిక సంఘర్షణ ఉంటుంది

–“నేను సమాజంలో గౌరవంగా ఉన్నానా? లేక అవమానమా?”

ఈ ప్రశ్నే వారిని హింస వైపు నడిపిస్తుంది.

పిల్లల సంతోషం కంటే తమ గౌరవ భావనను రక్షించుకోవడమే ప్రధాన లక్ష్యం అవుతుంది.

**3. అహంకారం & ఈగో**

–చాలా తల్లిదండ్రుల ఆలోచన – “నేను నిర్ణయిస్తేనే మా పిల్లల జీవితం సాగాలి”.

–పిల్లలు తమ ఇష్టాన్ని వినకపోతే అది అహంకారానికి గాయమవుతుంది.

**4. భావోద్వేగ నియంత్రణ లోపం :**

క్షణిక కోపం, అవమానం, ఆవేశం – ఈ మూడూ కలిసి తల్లిదండ్రులను హత్య వైపు నెడతాయి.

ఆ సమయంలో లాజిక్ మైండ్ (సరైన ఆలోచన) పని చేయదు.

– సైకాలజికల్ ఎనాలిసిస్ Cognitive Dissonance (మనసు గందరగోళం)

– ఒకవైపు పిల్లల సంతోషం ముఖ్యం అనే తల్లిదండ్రుల ప్రేమ.




–మరోవైపు సమాజ పరువు కాపాడుకోవాలి అనే బలమైన నమ్మకం.

ఈ రెండు మధ్య సంఘర్షణలో చాలా మంది తల్లిదండ్రులు “పరువు”నే ఎంచుకుంటారు.

– Collective Psychology (సమూహ మానసికత)

–“మన వూరిలో, మన కులంలో ఇలా ఎప్పుడూ జరగలేదు” అని పెద్దలు చెప్పడం.

“మన కుటుంబం పరువు పోతుంది” అని భయపడడం.

– ఈ సమూహ ఒత్తిడి వ్యక్తిగత మానవత్వాన్ని మింగేస్తుంది.

– Emotional Hijacking (భావోద్వేగాల వశం కావడం)

–ఒక క్షణం కోపం వస్తే “చంపేస్తే సరిపోతుంది” అనే ఆలోచనకు లోనవుతారు. తర్వాత పశ్చాత్తాపం వచ్చినా అప్పటికే ప్రాణం పోయి ఉంటుంది. పిల్లల ప్రాణాల కంటే “పరువు” పెద్దది అనుకునే భ్రమ ఇంకా బలంగా ఉంది.

**4. యువత మానసిక కోణం**

– యువత ఆలోచన మారింది: “జీవితం మనది – నిర్ణయం మనదే”.

వారు భావిస్తున్నారు – ప్రేమ అనేది స్వేచ్ఛ, ఒక హక్కు.

కానీ తల్లిదండ్రులు ఇంకా పాత సామాజిక గోడలతో బంధింపబడి ఉన్నారు. మా మాటే తుదిమాట”.

ఈ తరం తేడా సంకర్షణ ⟶ హింసకు దారి తీస్తుంది.

– సమాజంలో మానసిక తేడా...ధనికులు, ప్రముఖులు, ఉన్నత స్థాయి వారు తమ పిల్లలు ప్రేమ వివాహం చేసుకున్నా సులభంగా అంగీకరిస్తారు. ఎందుకంటే వారి వద్ద “సమాజపు గౌరవం” ⟶ డబ్బు, ప్రతిష్ట, అధికారంతోనే కొలుస్తారు.

**కాబట్టి వారు ఇలా అనుకుంటారు:** “మన స్థాయి పెద్దది – ప్రేమ వివాహం చేసుకున్నా ఎవరు తప్పు అని అనరు”.

కానీ సాధారణ మధ్యతరగతి లేదా పేద కుటుంబాలు మాత్రం వేరే మానసికతలో ఉంటాయి. వాళ్లు తమ కుల పరువు, ఊరి మాట, బంధువుల వ్యంగ్యం అనే భయంతోనే జీవిస్తారు.

ఫలితంగా – ఆ భయాలే వారిని క్రూరమైన నిర్ణయాలకు నడిపిస్తాయి.

– ఇది ఒక Double Standard (రెండు రకాల ప్రమాణం).

గొప్పవారు చేసుకుంటే “లవ్ మ్యారేజ్ గొప్పది”.

సాధారణ వారు చేసుకుంటే “పరువు పోయింది, చంపేయాలి”.

1. Status Psychology

: ధనికులకు తమ ప్రతిష్ట, సంపద “ఇమేజ్”ను రక్షిస్తాయి. వారిని ఎవరూ ప్రశ్నించరు కాబట్టి ప్రేమ వివాహం తప్పు కాదు అని భావిస్తారు.

2. Fear of Social Humiliation: మధ్యతరగతి, గ్రామీణ కుటుంబాలు మాత్రం ఎప్పుడూ “ఇతరులుఏమంటారు?” అనే భయంలో ఉంటాయి.

ఆ భయం వారిని నేరాలకు నెడుతుంది. – సమాజ దృక్పథం మార్చాలి – ప్రేమ అనేది ధనికులకు మాత్రమే స్వేచ్ఛ కాదు.

– సామాన్య ప్రజలు అర్థం చేసుకోవాలి – నిజమైన పరువు అనేది పిల్లల ఆనందం, వారి భద్రతలో ఉంది. లి చట్టం సమానంగా ఉండాలి %–% ఎవరు అయినా, ఏ స్థాయిలో ఉన్నా %–% పరువుహత్య చేసినవారికి కఠిన శిక్ష తప్పనిసరి కావాలి.

“గొప్పవారు చేసుకుంటే సరైనది, పేదవారు చేసుకుంటే తప్పు” అనే ఆలోచనే అసలు తప్పు.

ప్రేమ అనేది మనిషి హక్కు, అది కులం – డబ్బు – స్థాయి – పరువు అనే గోడల కంటే గొప్పది.

“ప్రేమను గౌరవించడం నేర్చుకున్నప్పుడే – నిజమైన పరువు”

**5. పరిష్కార మార్గాలు**

**1. అవగాహన & కౌన్సెలింగ్**

తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అవసరం.

“పిల్లల ఆనందమే అసలు పరువు” అని వారికి తెలియజేయాలి.

**2. యువతకు బాధ్యతా**

ప్రేమ అనేది కేవలం ఆకర్షణ (Lust) కాదు, అది జీవితాంతం బాధ్యత (Commitment) అని వారికి అర్థమయ్యేలా విద్యను అందివ్వాలి.

**3. సమాజ దృక్పథం మారాలి**

కులం, మతం అనే గోడలు కూలిపోవాలి.

నిజమైన పరువు అనేది మానవత్వంలో ఉందని గుర్తించాలి.

**4. కఠిన చట్టాలు**

పరువుహత్యల్లో పాల్గొన్నవారిని కఠినంగా శిక్షించేలా చట్టాలు ఉండాలి.

పోలీస్, ప్రభుత్వం, NGO\T - వీళ్ళందరూ కలసి పని చేయాలి.

= పరువుహత్య అనేది ప్రేమను అర్థం చేసుకోలేని అజ్ఞానం వల్ల జరుగుతుంది. = తల్లిదండ్రులు గుర్తుంచుకోవలసింది ఒక్కటే –పిల్లల ఆనందమే మీ అసలు గౌరవం.

= సమాజం మారాలి. కుటుంబాలు మారాలి. “మన కులం – మన పరువు” కంటే గొప్పది “మనిషి ప్రాణం” అని గుర్తించాలి.



**. డా హిప్నో పద్మ కమలాకర్**
**సైకాలజిస్ట్ %డ% హిప్నో థెరపిస్ట్**
**హైదరాబాద్ - 93900 44031**

# ఆరోగ్య పరిరక్షణకు ప్రతి రోజు ఒక గంట ఆట మైదానంలో !

భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు, హాకీ విజర్డ్, లేదా హాకీ మెజీషియన్ అనే పలు పేర్లతో పిలువబడే భారత వీర సైనికుడు, భారత హాకీ జట్టుకు నాటి నాయకుడు అయిన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా ప్రతి ఏట 29 ఆగస్టు రోజున దేశవ్యాప్తంగా “జాతీయ క్రీడా దినోత్సవం” లేదా “నేషనల్ స్పోర్ట్స్ డే” పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. దేశ ప్రజలకు, ముఖ్యంగా స్టూడెంట్స్, యువతీయువకుల దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడం, క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం, స్నేహం, సమానత్వం, క్రీడా విలువలను కాపాడడం, ఆటలతో ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, క్రీడా ప్రతిభతో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేయడం, జట్టు స్ఫూర్తిని పెంపొందించుకోవడం, జాతి ఐక్యతను పెంపొందించడం, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వాన్ని అలవర్చుకోవడం లాంటి ప్రయోజనాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది.

**హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ::** 29 ఆగస్టు 1905న ప్రయాగ్రాజ్, యూపీలో జన్మించిన ధ్యాన్ చంద్ పాఠశాల విద్య అనంతరం 1922లో భారత ఆర్మీలో సైనికుడిగా చేరడం, తన సీనియర్ అధికారి ఎస్.ఎం. తివారీ ప్రేరణ, శిక్షణలతో హాకీ బ్యాట్ చేతపట్టి ప్రాక్టీసు చేయడం, ఆట పట్ల ఆసక్తి పెరిగి మంచి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం,



అద్భుత ఆట తీరును ప్రదర్శించి క్రీడాకారుల దృష్టిని ఆకర్షించడం చూస్తుండగానే జరిగి పోయాయి. మూడు ఒలంపిక్ బంగారు పతకాలు పొందిన భారత హాకీ జట్టులో ప్రధాన ఆటగాడిగా, 1936 బెర్లిన్ ఒలంపిక్స్లో భారత జట్టుకు కెప్టెన్గా సేవలు అందించిన ధ్యాన్ చంద్ ఆర్మీలో పదోన్నతులను త్వరత్వరగా పొందుతూ అధికారి హెూదా మేజర్ స్థాయికి ఎదిగాడు. తన క్రీడా జీవితంలో 1926 నుంచి 1948 వరకు 400లకి పైగా అంతర్జాతీయ స్థాయిలో గోల్స్ చేయడంతో పాటు పలు జాతీయ స్థాయి పోటీల్లో 1,000 వరకు గోల్స్ చేయడం ధ్యాన్ చంద్కు మాత్రమే ప్రత్యేకతగా చెప్పుకోవాలి. ఆయన చూపిన అద్భుత క్రీడా ప్రతిభకు గుర్తింపుగా ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా పాటించడం 2012 నుంచి ప్రారంభం అయ్యింది. ధ్యాన్ చంద్ క్రీడా ప్రతిభకు మురిసి పోయిన భారత ప్రభుత్వం 1956లో ఆయనకు పద్మ భూషణ్ పురస్కారం అందజేయడం సముచితంగా ఉన్నది.

**2025 జాతీయ క్రీడా దినోత్సవం–2025 ఇతివృత్తం:**

భారత ప్రభుత్వం 2025 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 29 నుంచి 31 ఆగస్టు వరకు మూడు రోజుల పాటు క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. 2025 జాతీయ క్రీడా దినోత్సవం ఇతివృత్తంగా “సమ్మిళిత సమాజ నిర్మాణం, శాంతియుత సమాజ స్థాపనకు క్రీడలు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ గంట పాటు మైదాన క్రీడలు ఆడాలని “ఏక్ గంట, ఖేల్ కే మైదాన్ మే” అంటూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు ఇవ్వడం సముచితంగా ఉన్నది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రతి ఏట అత్యుత్తమ క్రీడాకారులకు ఖేల్ రత్న, ద్రోణాచార్య, అర్జున అవార్డులను అందించడం ఒక సదాచారంగా వస్తున్నది.

నేటి యువత వీడియో గేమ్స్ పట్ల చూపుతున్న ఆసక్తితో క్రీడలకు దూరం అవుతున్నారు. విద్యాలయాల్లో కూడా మార్కులు, ర్యాంకులు అంటూ యువతను క్రీడలకు దూరం చేయడం జరుగుతోంది. చిన్నతనం నుంచే స్మార్ట్ఫోన్ తెరలకు అతుక్కుపోతున్న పిల్లలు స్థూలకాయులుగా మారి అనారోగ్యాల బారిన పడుతున్నారు. మైదాన క్రీడల పట్ల నేటి పిల్లలకు చిన్నతనంలోనే ఆసక్తి జూదాలను నాటాలి. ఆటలతో శారీరక ఆరోగ్యం, మానసిక చురుకుదనం పెరుగుతాయనే అవగాహనను తల్లిదండ్రులు, క్రీడా ఉపాధ్యాయులు, పౌర సమాజం కల్పించాలి. ఆట స్థలాలన్నీ యువ క్రీడాకారులతో నిండిపోవాలి. భారత త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ క్రీడా యవనికపై రెపరెపలాడే స్థాయికి చేర్చాలని కోరుకుందాం. రేపటి ఆరోగ్య భారత్ నిర్మాణానికి నేటి పిల్లలు, యువత అవిరళ కృషి చేయాలని కోరుకుందాం, అలాంటి క్రీడాకారులను ప్రోత్సహిద్దాం, పురస్కారాలు అందజేద్దాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

సూర్య
www.suryaa.com
31.08.2025
ఆదివారం అనుబంధం

# ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారితీసే జన్యుపరమైన మార్పులు

డాక్టర్ సాంకేత్ కోట్నే, ఎం.డి., డి.ఎం. కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, హెచ్‌సిజి క్యాన్సర్ ఆసుపత్రి, విజయవాడ

ప్రతి దగ్గు దగ్గు కాదని, ప్రతి ఎక్స్-రే లో కనిపించే మచ్చ వయస్సు లేదా కాలుష్యంతోనే వస్తుందనే తప్పనిసరి కాదు. మన శరీరం లక్షల కొద్దీ కణాలతో ఏర్పడింది. ప్రతి కణంలో జన్యువుల రూపంలో ఒక "సూచనల పుస్తకం" ఉంటుంది. ఈ జన్యువులు కణాలు ఎలా పెరుగాలి, విభజించాలి, పనిచేయాలనే విషయాలను నియంత్రిస్తాయి. కానీ, కొన్ని సందర్భాల్లో ఈ సూచనల పుస్తకంలో చిన్న తప్పుదాన్ని "మ్యూటేషన్" అని పిలుస్తాయిజరిగితే అది పెద్ద ఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా క్యాన్సర్‌కి కారణవ-ఎవుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ కూడా అలాంటి మార్పుల వల్ల ఎక్కువగా కలుగుతుంది, అది చాలా సార్లు ఆలస్యంగా గుర్తించబడుతుంది.



సాంప్రదాయంగా, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు పొగ త్రాగడం ప్రధాన కారణం అని భావించబడింది. అది ఇప్పటికీ ఒక ముఖ్యమైన ప్రమాద కారకమే అయినప్పటికీ, ఇప్పుడు అది కథలో ఒక భాగమే అని మనం తెలుసుకున్నాం. నేటి రోజుల్లో, పొగ త్రాగని వ్యక్తుల్లో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. దీని వల్ల వైద్య సమాజం మరింత లోతుగా, మన జన్యువుల సూక్ష్మ ప్రపంచంలోకి దృష్టి మళ్లించింది.

జన్యుమార్పులు రెండు రకాలవు: వారసత్వంగా వచ్చే మార్పులు మరియు జీవితంలో పొందిన మార్పులు (%ఖఎనబఅతీవఎ%). వారసత్వ మార్పులు తరం నుండి తరానికి వస్తాయి కానీ, ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో ఇవి చాలా అరుదు. ఎక్కువగా కనిపించేవి జీవితంలో పొందిన మార్పులే. ఇవి పర్యావరణ ప్రభావాలు లేదా డి.ఎన్.ఎ లో జరిగే యాదృచ్ఛిక తప్పిదాల వల్ల కలుగుతాయి. కాలుష్యం, పరిశ్రమల రసాయనాలు, కిరణాలు లేదా కొన్ని వైరస్ ఇన్ఫెక్షన్లు కూడా కారణమవుతాయి. మన ప్రాంతంలో పరిశ్రమల పెరుగుదల వల్ల పర్యావరణంలో వచ్చిన మార్పులు పెద్ద పాత్ర పోషించే అవకాశముంది.

ఇటీవలి సంవత్సరాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ఎక్కువగా సంబంధం ఉన్న కొన్ని జన్యుమార్పులను గుర్తించారు. ముఖ్యంగా EGFR, ALK, KRAS అనే జన్యువుల మార్పులు తరచుగా కనిపిస్తున్నాయి. ఇవి కణాల ప్రవర్తనను మార్చి, అవి అదుపు లేకుండా పెరగడానికి, సహజ మరణాన్ని (cell death) తప్పించుకోవడానికి దారితీస్తాయి. సాదాసీదా భాషలో చెప్పాలంటే, ఈ మార్పులు కణాల "బ్రేక్"ని తీసేసి, "యాక్సిలరేటర్"ను నొక్కినట్టు ట్యూమర్ అభివృద్ధి చెందుతుంది.

ఈ మార్పులను అర్థం చేసుకోవడం వల్ల చికిత్సలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. నేడు మేము కేవలం కీమోథెరపీ లేదా రేడియేషన్‌పై ఆధారపడటం లేదు. టార్గెటెడ్ థెరపీ అనే ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా కణాల్లో ఏ మార్పు ఉందో గుర్తించి, దానిని అడ్డుకునే ప్రత్యేక ఔషధాలు ఇస్తారు.

ఉదాహరణకు, EGFR మార్పు ఉన్న రోగికి దానిని ప్రత్యేకంగా అడ్డుకునే మందులు ఇస్తే, సాధారణ కీమోథెరపీ కంటే మంచి ఫలితాలు తక్కువ దుష్ప్రభావాలతో లభిస్తాయి.

టార్గెటెడ్ థెరపీతో పాటు ఇమ్యునోథెరపీ కూడా ఉపయోగపడుతోంది. ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలపరచి క్యాన్సర్‌తో పోరాడేలా చేస్తుంది. ఇవన్నీ ప్రెసిషన్ మెడిసిన్ వైపు వైద్య రంగాన్ని తీసుకెళ్తున్నాయి, అంటే ప్రతి రోగి క్యాన్సర్ జన్యుపరమైన స్వభావాన్ని బట్టి చికిత్స ఇవ్వడం.

అయితే, విజయం సాధించడానికి ప్రారంభ దశలో గుర్తించడం కీలకం. అందుకే ఇప్పుడు జెనెటిక్ టెస్టింగ్ చాలా ముఖ్యం అయింది. ట్యూమర్‌లో ఏ మార్పులు ఉన్నాయో తొలివేళలోనే గుర్తిస్తే, రోగికి మొదటి నుంచే సరైన చికిత్సను సూచించవచ్చు. జన్యుమార్పులు కనిపించనివి అయినప్పటికీ, ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కాబట్టి వాటి గురించి అవగాహన పెరగడం మొదటి అడుగు.

కనిపించని ఈ జన్యుమార్పుల ప్రభావం ఎంతో పెద్దది. మనం వాటిని చూడలేకపోయినా, ప్రారంభ పరీక్షలు, వ్యక్తిగతీకరించిన చికిత్స, శరీరం ఇస్తున్న సంకేతాలను గమనించడం ద్వారా వాటిని ఎదుర్కోవచ్చు.

# ఆటతో ఆరోగ్యం, ఆటతో భవితవ్యం: క్రీడల ప్రాముఖ్యత

ప్రతి సంవత్సరం ఆగస్టు 29న మనం జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుం టాం. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవం దేశవ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. అయితే ఈ రోజును కేవలం ఒక క్రీడా వీరుడికి నివాళులర్పించే రోజుగానే కాకుండా క్రీడలు మన జీవితంలో ఎంత ముఖ్యమో విశ్లేషించుకునే రోజుగా భావించాలి. ప్రత్యేకించి, విద్యార్థులకు క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, జీవిత పాఠాలు నేర్పే ఒక గొప్ప పాఠశాల.మేజర్ ధ్యాన్ చంద్ అసాధారణమైన ప్రతిభ తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. బడి పిల్లల నుండి కళాశాల విద్యా ర్థుల వరకు ప్రతి ఒక్కరూ ఆయన జీవితం నుండి నేర్చుకోవాలి. జీవితం కేవలం బడి పుస్తకాలలోనో, పరీక్షల మార్కులలోనో లేదు. ఒక క్రీడాకారుడు మైదానంలో ఎదుర్కొనే సవాళ్లు, ఆటుపోట్లు, గెలుపు, ఓటమి వంటివి జీవితాన్ని ఎలా ఎదుర్కో వాలో నేర్పుతాయి. ధ్యాన్ చంద్ వారసత్వాన్ని గౌరవించాలంటే, మనం ఆటకు ఒక గంట సమయాన్ని కేటాయించాలి. క్రీడలు కేవలం శరీరాన్ని దృఢంగా ఉంచడం మాత్రమే కాదు, వాటి వల్ల మానసిక, సామాజిక ప్రయోజనాలు కూడా ఎన్నో ఉన్నాయి.



**ఆట: గెలుపోటములకు మించినది** ఆట అంటే కేవలం గెలుపోటముల లెక్క కాదు. అది మనలోని పోరాట స్ఫూర్తికి ప్రతీక, మన రక్తాన్ని ఉరకలేసే ఒక ఉద్వే గం. ప్రతి ఆటగాడికి మైదానం ఒక యుద్ధ భూమి, విజయం ఒక గమ్యం. కానీ గమ్యానికంటే ముఖ్యం ఆ గమ్యం వైపు సాగే ప్రయాణం. ప్రతి బంతి, ప్రతి అడుగు, ప్రతి స్వేద పు చుక్క ఆ ప్రయాణానికి సాక్ష్యం. అది ఒక పాఠం, ఒక నైపుణ్యం, జీవి తానికి అద్దం పట్టే ఒక అనుభవం. నేడు ప్రపంచం మెచ్చిన నాయకులు మైదా నంలోనే పుట్టారు. కష్టాలను ఓర్చి, పరాజయాలను స్వీకరించి, విజయానికి బాటలు ఎే ేస గుణం మైదానంలోనే అలవడుతుంది. ఆట అనేది కేవలం కండరాల పందెం కాదు, అది మనసు, ఆత్మ, సంకల్పంల సమగ్ర సంగమం. విజయం తాలూకు ఆనందం కన్నా, ఓట మి నుంచి నేర్చుకునే పాఠం మరింత విలువైనది. క్రీడాకారుడి అసలైన బలం అతని కండరాల్లో కాదు, పరాజయాన్ని ఎదుర్కొనే అతని ధైర్యంలో ఉంటుంది. క్రీడలు నిశ్శబ్దంగా మనలోని నాయకత్వా న్ని, క్రమశిక్షణను పెంచుతాయి. ఇవి జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను ఎలా స్వీకరించాలో నేర్పి, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి.

**శారీరక ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యత:**

శారీరక ఆరోగ్యానికి క్రీడలు కేవలం ఒక హాబీ కాదు, అది మన శరీరానికి ఒక పెట్టుబడి. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల మన శరీరం, మనసు రెండూ ఆరోగ్యంగా ఉంటాయి. నేటి ఆధునిక జీవనశైలిలో, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలకు సరైన పరిష్కారం క్రీడలే. క్రీడలు ఆడేటప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం, వేగంగా ఊపిరి తీసుకోవడం వల్ల గుండె కండరాలు బలపడతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ఇవి శరీరంలో మంచి కొలెస్ట్రాల్ను పెం చి, చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. స్థూలకాయం నేటి ప్రధాన సమస్యల్లో ఒకటి. క్రీడలు అధికంగా క్యాలరీలను ఖర్చు చేయించడం ద్వారా శరీరంలో అదనపు కొవ్వును కరిగిస్తాయి. దీనివల్ల బరువు అదుపులో ఉండి, శరీరం నాజూగ్గా, దృఢంగా మారుతుంది. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎముకలు, కండరాలు బలపడతాయి. పరుగెత్తడం, దూకడం, బరువులు ఎత్తడం వంటి క్రీడలు ఎముకల సాంద్రతను పెంచి, కండరాలకు శక్తినిస్తాయి. దీనివల్ల వృద్ధాప్యంలో కూడా శరీరం చురుగ్గా ఉండేందుకు సహాయపడుతుంది. శారీరక శ్రమ చేయడం వల్ల మన శ ే రీ ం ే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. క్రీడలు తెల్ల రక్త కణాలను చురుగ్గా పనిచేసేలా చేసి చిన్న చిన్న అనారోగ్యాల నుండి రక్షణ కల్పిస్తాయి.

**మానసిక ప్రశాంతతకు క్రీడలు:** క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా అత్యంత అవసరం. నేటి వేగవంతమైన ప్రపంచంలో ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలకు సరైన చికిత్స క్రీడలే. క్రీడలు ఆడేటప్పుడు మెదడులో ఎండోర్ఫిన్స్ అనే 'ఫీల్-గుడ్ హార్మోన్స్' విడుదలవుతాయి. ఈ రసాయనాలు ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి మనసుకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయి. ఆటల ద్వారా వచ్చే శారీరక శ్రమ, మనసును సమస్యల నుండి దూరం చేసి, తాత్కాలికంగా వాటిని మర్చిపోయేలా చేస్తుంది. క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీరం అలసిపోయి మంచి నిద్రకు దారితీస్తుంది. మంచి నిద్ర మెదడుకు, శరీరానికి విశ్రాంతినిచ్చి, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రీడలో నైపుణ్యం సాధించడం, లక్ష్యాన్ని చేరుకోవడం, లేదా జట్టులో భాగంగా విజయం సాధించడం మనలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచుతాయి. చిన్న విజయాలు సాధించినప్పుడు కలిగే సంతృప్తి, మనం ఏదైనా చేయగలమనే నమ్మకాన్ని ఇస్తుంది.

**క్రీడలు - సామాజిక నైపుణ్యాలు:** జట్టులో ఆడటం వల్ల సహకారం, సమన్వయం, కమ్యూనికేషన్ వంటి లక్షణాలు అలవడతాయి. క్రీడాకారులు ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం, కష్ట సమయాల్లో అండగా నిలబడటం నేర్చుకుంటారు. దీనివల్ల స్నేహాలు బలపడతాయి, ఒంటరితనం తగ్గుతుంది. క్రీడల్లో విజయం సాధించాలంటే కఠినమైన శిక్షణ, నియమాలను పాటించడం, సమయపాలన అవసరం. ఈ లక్షణాలే వ్యక్తిగత జీవితంలో కూడా స్థిరత్వాన్ని, నిలకడను పెంచుతాయి.

**సవాళ్లను ఎదుర్కోవడం:** ప్రతి క్రీడాకారుడు మైదానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటాడు. గట్టి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, వ్యూహాలు మార్చుకోవడం, ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటివి క్రీడలో భాగం. ఇలాంటి పరిస్థితులు మనలోని ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. క్రీడలు ఓటమిని ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తాయి. పరాజయం తరువాత, నిరాశ చెందకుండా, తప్పులను సరిదిద్దుకుని మళ్లీ ప్రయత్నించే గుణం అలవడుతుంది. ఈ లక్షణమే జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలను తట్టుకునే శక్తిని ఇస్తుంది.

మొత్తంగా క్రీడలు కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, అవి మానసిక చికిత్సకు ఒక సాధనం. ఒత్తిడిని తగ్గించి, నిద్రను మెరుగుపరచి, ఆత్మవిశ్వాసాన్ని పెంచి సామాజిక బంధాలను బలోపేతం చేస్తాయి. కాబట్టి, ప్రతి ఒక్కరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే వారు ఆరోగ్యకరమైన మనసుతో, ప్రశాంతమైన జీవనాన్ని గడపగలుగుతారు. కేవలం గెలుపోటముల కోసమే కాకుండా, ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలి.

**కింజరాపు అమరావతి**
**8247286357**

సూర్య
www.suryaa.com
31.08.2025



# ఐక్యత - దాతృత్వం - శ్రేయస్సు... ఓనం పండుగ అంతరార్ధం

**భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో ఉద్భవించిన హిందూ పండుగ. ఇది మలయాళ క్యాలెండర్ నెల చింగంలో వస్తుంది, ఇది గ్రెగోరియన్ క్యాలెండర్‌లో ఆగస్టు-సెప్టెంబర్ లకి చెందుతుంది. ఈ పండుగ విష్ణువు యొక్క వామన అవతారం, పురాణ చక్రవర్తి మహాబలి యొక్క తదుపరి స్వదేశానికి తిరిగి రావడం మరియు కశ్యప మరియు పరశు రాములకు సంబంధించిన హిందూ మతం యొక్క పురాణాలను గుర్తుచేస్తుంది. కేరళలో మరియు వెలుపల ఉన్న మలయాళీ ప్రజలకు ఓనం ఒక ప్రధాన వార్షిక ఉత్సవం. ఇది పంట పండుగ, ఇది విషు మరియు తిరువాతిరతో పాటు మూడు ప్రధాన హిందూ వేడుకలలో ఒకటి, మరియు ఇది అనేక ఉత్సవాలతో జరుపుకుంటారు.**

ముఖ్యముగా ఓనం కేరళలో అతిపెద్ద పండుగ, పౌరాణిక పాలకుడైన మహాబలి రాజును స్వాగతించడానికి జరుపుకుంటారు. ఇది పువ్వులు, ఆహారం మరియు కుటుంబాలను మరియు సమాజాలను ఒకచోట చేర్చే సంప్రదాయాలతో నిండిన ఆనందకరమైన సమయం. ఓణం వేడుకల్లో వల్లం కాళి (పడవ పందాలు), పులికలి (పులి నృత్యాలు), పూక్కలం (పూల రంగోలి), ఓనతప్పన్ (ఆరాధన), ఓణం కాళి, టగ్ ఆఫ్ వార్, తుమ్మి తుకళ్ల నృత్యం (వొంబి తుక్కలి నృత్యం), తుమ్మి తుమ్మ నృత్యం, ఓనతాళ్లు (యుద్ధ కళలు), ఓనవిల్లు (సంగీతం), కజ్జాక్కుల (అరటి నైవేద్యాలు), ఓనపొట్టాన్ (వస్త్రాలు), అత్తచమయం (జానపద పాటలుమరియు నృత్యం), మరియు ఇతర వేడుకలు.. .నాకుతెలిసినంతవరకు..మల్లెపూల సువాసనలు, మంచిగా వేయించిన అరటిపండ్ల వాసనతో కూడిన గాలిని, ప్రవేశద్వారం వద్ద పూకలం (పూల డిజైన్)పై ఉదయం తనకిరణాలతో అందముగా సూర్యుడు నృత్యం చేస్తున్న దృశ్యం. తెలుపు కసావు మరియు బంగారు చీరలలో పాత గీతాలను కూనిరాగాలు తీస్తున స్త్రీలు. మరియు డ్రమ్స్ నుండి భిన్నంగా కొట్టే ఆ చిన్న శబ్దాలు. ఓనం వేడుకలు ఆగస్టు 26 నుండి సెప్టెంబర్ 4 వరకు జరుగుతాయి, ప్రధాన రోజు తిరుఓనం సెప్టెంబర్ 5న (శుక్రవారం) జరుగుతుంది.

**తిరుఓనం అంటే –**

ఓనం పండుగలో ప్రధానమైన రోజు తిరువోణం. ఈ రోజున ప్రజలు గొప్ప సద్య విందును ఆస్వాదిస్తారు, కొత్త బట్టలు ధరిస్తారు, సాంప్రదాయ ఆటలు ఆడతారు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**ఓనం వెనుక కథ –**

సంవత్సరానికి ఒకసారి పాతాళం నుండి తన ప్రజలను సందర్శించే రాజు మహాబలి తిరిగి రావడాన్ని ఓనం జరుపుకుంటుంది. ఈ పండుగ అంతా ప్రేమ, మాటఇవ్వడం, దాతృత్వం నిలుపుకోవడం మరియు మంచి మనసున్న రాజు మరియు అతనికి ప్రజల కి మధ్య బంధం గురించి అందమైన కావ్యం...దేవతలు కూడా కొంచెం



అసూయపడేంతగా ప్రేమించే పౌరాణిక పాలకుడు మహాబలి తిరిగి రావడాన్ని ఓనం జరుపుకుంటుంది. పురాణాల ప్రకారం వామనుడు (విష్ణువు అవతారం) అతన్ని పాతాళానికి పంపాడు, కానీ వెళ్ళే ముందు, అతను సంవత్సరానికి ఒకసారి తన ప్రజలను సందర్శించమని అడిగాడు. ఆ రోజు? తిరువోణం.

ఇది నిజంగా చాలా అందంగా ఉంది. ఒక వాగ్దానంపై నిర్మించిన పండుగ – దాతృత్వంతో తన ప్రజలను ప్రేమించిన రాజు, వారి శ్రేయస్సు కొరకు ఆలోచించిన రాజు, మరియు తనను ఐక్యతతో ఎప్పటికీ మర్చిపోని ప్రజలు.

మీరుకూడా మరి ఓనం గురించి ఒక్కసారి ఊహించుకోండి: ప్రతి ఇంటి గుమ్మం మీద అందముగా పూల తో పరచిన తాజా తివాచీలు, గాలిలో హృదయాన్ని మీటుతూ వినపడే జానపద పాటలు, మీమనసు ఉద్రూతలూగించే పందేలు అవే పడవ పందేలు అండోయ్,అంతేకాదు అరటి ఆకుపై ఆకర్షనీయమైన నోరురించే దివ్యమైన ఆహారం. క్లుప్తంగా చెప్పాలంటే అది ఓనం ం– కానీ ఒక్కమాటలో నిజాయితీగా చెప్పాలంటే, ఇది అంతకంటే ఎక్కువ. ఇది కేరళలో అత్యంత గొప్ప వేడుక.

**ఓనం యొక్క ముఖ్యమైన రోజులు**

ఓనం మొదటి రోజున వేడుకలు ప్రారంభమవుతాయి, దీనిని అథం అని పిలుస్తారు. ఈ రోజున మహిళలు సాధారణంగా పుకలం తయారు చేయడం ప్రారంభిస్తారు, ఇది రాజు మహాబలి స్వాగతించడానికి ఉపయోగించే ఒక విస్తృతమైన పూల చాప ఓనం అంతటా, పూకలంకు పూల కేంద్రీకృత వృత్తాలు జోడించబడతాయి, దాని అందాన్ని పెంచుతాయి. రాజు తిరిగి రావడానికి సన్నాహకంగా ప్రజలు తమ ఇళ్లను శుభ్రపరచడం కూడా ప్రారంభిస్తారు.

ఓనం రెండవ రోజు, చితిర అని పిలుస్తారు, వేడుకలు జరుపుకునే వారు శుభ్రపరచడం మరియు వారి పూకలంలో మరిన్ని పువ్వులు జోడించడం కొనసాగిస్తారు. ఇష్టమైన పువ్వులు తరచుగా నారింజ, పసుపు మరియు క్రీమ్ రంగులో ఉంటాయి.

చోడి అని పిలువబడే మూడవ రోజున, ప్రజలు తమ కోసం మరియు కుటుంబ సభ్యుల కోసం కొత్త బట్టలు, నగలు మరియు బహుమతుల కోసం షాపింగ్

ఓనంలో నాలుగవ రోజు, విశాకం అని పిలుస్తారు, పోటీలు మరియు కళాత్మక ప్రదర్శనలు ఉంటాయి, ఇవి కేరళ అంతటా జరుగుతాయి. ప్రజలు ఓనతల్లు అనే నృత్యరూపకం రూపం మరియు ఎక్కువగా ప్రదర్శన కోసం చేస్తారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
31.08.2025



ప్రదర్శన సమయంలో, రెండు జట్లు వృత్తాకార రింగ్ వెలుపల ఒకరినొకరు సవాలు చేసుకుంటాయి మరియు జంటలు రింగ్‌లోకి ప్రవేశించినప్పుడు యుద్ధ తరహా కదలికలను ప్రదర్శిస్తాయి. కొన్ని ప్రదేశాలలో పాల్గొనేవారు వాస్తవానికి ఒకరితో ఒకరు గొడవ పడతారు.

అనిజం అని పిలువబడే ఐదవ రోజు, వల్లంకలి పడవ పందేలను కలిగి ఉంటుంది, వీటిని స్నేక్ బోట్ పందేలు అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతంలోని నదులు మరియు సరస్సుల వెంబడి 64 లేదా 128 మంది పాడ్లర్లతో కూడిన పొడవైన, తెడ్డు యుద్ధపడవలను సాధారణంగా పువ్వులు మరియు వివిధ నమూనాలతో అందంగా అలంకరిస్తారు.

ఓనం ఆరవ రోజును త్రికెట్ట అంటారు. ఈ సమయానికి ప్రజలు తమ కుటుంబాలను సందర్శించడానికి ప్రయాణించడం ప్రారంభించారు, మరియు వ్యాపార సంస్థలు పండుగ చివరి రోజులకు సిద్ధం కావడానికి తమ తలుపులను మూసివేస్తాయి.

మూలం అని పిలువబడే ఏడవ రోజు నృత్య ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. శిక్షణ పొందిన కళాకారులు పులి కాళి ("పులి నృత్యం" లేదా "చిరుతపులి నాటకం")ను ప్రదర్శిస్తారు, వీటిని ప్రకాశవం తమైన శరీర పెయింట్‌లో పులులు మరియు చిరుతపులిలా చిత్రీకరి స్తారు. వీధుల గుండా వారు నృత్యం చేయడాన్ని చూడటానికి జనా లు గుమిగూడారు. ఈ సమయంలో, రాష్ట్రం పూర్తిగా అలంకరించబడింది మరియు పండుగ నిజంగా ప్రారంభం కానుంది. ఓనం సద్య విందు యొక్క చిన్న విభాగాలు మొదల వుతాయి. పూరదం అని పిలువబడే ఓనం ఎనిమిదవ రోజున, మహాబలి రాజు మరియు విష్ణువు వామన అవతారం బొమ్మలను దేవాలయాలలో మరియు ఇళ్లలో ప్రతిష్టిస్తారు. మూర్తిలను తరచుగా పూకలం మధ్య లో ఉంచుతారు , ఆ సమయంలో సాధారణంగా ఎనిమిది వం-
సలు ఉంటాయి. ఓనం లేదా ఉత్రాదం తొమ్మిదవ రోజున, తరావాడ్లు అని పిలువబడే సామూహిక గ్రామాలకు నాయకత్వం వహించే వృద్ధుడైన కరణ వర్‌కు బహుమతులు ఇస్తారు . ఈ బహుమతులు సాధారణంగా స్థానిక వ్యవసాయ ఉత్పత్తులు లేదా చేతిపనులచేతిపనులు.ప్రతిగా కరణవర్ గ్రామానికి స్వీట్లు మరియు బహుమతులు అందిస్తారు.




**చివరి రోజు మరియు ఓనం తర్వాత వేడుకలు**

ఓనం నెలలో 10వ రోజు, తిరువోణం అని పిలుస్తారు, ఇది అతిపెద్ద వేడుక. ఈ రోజున, మహాబలి రాజు తన విశ్వాసపాత్రులైన ప్రజలను వారి ఇళ్లకు వెళ్లి సందర్శిస్తాడని చెబుతారు. ప్రజలు తెల్లవారుజామున 4:00 గంటలకే నిద్రలేచి ఇళ్లను శుభ్రం చేసుకుని, ప్రార్థనలు చేసి, దీపాలు వెలిగిస్తారు. శంఖాకార బొమ్మలను తయారు చేసి వాటికి ఎరుపు రంగు వేస్తారు. ఈ బొమ్మలను బియ్యం పిండి పేస్ట్‌తో అలంకరించి ఇంటి ముందు ప్రాంగణంలో మరియు ఇంటిలోని ఇతర ప్రాంతాలలో ఉంచుతారు. కొన్ని మట్టి బొమ్మలు హిందూ దేవుళ్లను సూచిస్తాయి. భక్తులు అప్పుడు దేవతలకు నైవేద్యాలు కుటుం బాలు సాధారణంగా స్థానిక ఆలయానికి వెళ్లి ప్రార్థనలు చేస్తారు.

తిరువోనం రోజున ఓనం సద్య అనే పెద్ద విందు కూడా జరుగుతుంది. ఇంట్లో అతిపెద్ద గదిలో భోజనం కోసం తయారు చేస్తారు. భోజనంలో సాధారణంగా అరటి ఆకులపై వడ్డించే 11%-%13 శాఖాహార వంటకాలు ఉంటాయి, ఒక్కొక్కటి ఒక నిర్దిష్ట క్రమంలో వడ్డిస్తారు. భోజనం తర్వాత కుటుంబ సభ్యులు మిగిలిన రోజు ఆటలు మరియు నృత్యాలలో పాల్గొంటారు. మహిళలు ముండు అని పిలువబడే సాంప్రదాయ బంగారు అంచు దు-స్తులలో కైకొట్టికలి అనే చప్పట్లు కొట్టే నృత్యం చేస్తారు . ఓనం ముగింపును గుర్తించడానికి, చాలా మంది హిందువులు పండుగ యొక్క 11వ రోజును గుర్తిస్తారు, దీనిని రాజు మహాబలి నిష్క్రమణకు సిద్ధం చేయడానికి ఉపయోగిస్తారు. రాజు బొమ్మలను నదిలో ముంచి, పూకలం తొలగిస్తారు.

తిరువోణం (ప్రధాన దినం) ఓనం సద్య, కొత్త బట్టలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కుటుంబ కలయికలతో ఓనం యొక్క అతిపెద్ద రోజు.ప్రధాన వేడుక దినం

తిరుఓణం కేవలం ఓనం నెలలో పదవ రోజు మాత్రమే కాదు ు అదే అన్నింటికీ ప్రధానం. ఇది శుక్రవారం నాడు వస్తుంది,

**ఓనం సందర్భంగా జరిగే ప్రధాన కార్యక్రమాలు**

అత్తచామయం: ఓనం ప్రారంభాన్ని సూచిస్తూ త్రిపునితురలో జరిగే గొప్ప సాంస్కృతిక ఊరేగింపు, ఫ్లోట్లు, సంగీతం మరియు జానపద ప్రదర్శనలతో జరుగుతుంది.

**పూకలం పోటీలు:** కేరళ అంతటా పూల డిజైన్ పోటీలు నిర్వహించబడతాయి, పూర్తిగా పూల రేకులతో తయారు చేయబడిన అద్భుతమైన నమూనాలను ప్రదర్శిస్తాయి.సాధారణంగా ఇంటి ప్రవేశ ద్వారాల వద్ద వృత్తాకార నమూనాలలో ఉంటుంది. ఇది కేరళ యొక్క రంగోలి వెర్షన్ మరియు పండుగకు చాలా రంగును జోడిస్తుంది.

ఓనసద్య: అరటి ఆకులపై వడ్డించే సాంప్రదాయక శాఖాహార విందు - ఓనం వేడుకలకు కేంద్రం.సద్య అనేది అరటి ఆకుపై వడ్డించే సాంప్రదాయ శాఖాహార విందు. ఇందులో సాంబార్, అవియల్, పాయ సం మరియు అరటిపండు చిప్స్ వంటి 26 వంటకాలు ఉంటాయి. అవును, మీ చేతులతో తినడం పూర్తిగా సరైన మార్గం!

కొత్త బట్టలు (ఓనక్కోడి): స్థానికులు కొత్త సాంప్రదాయ దుస్తులను ధరిస్తారు - పురుషులు ముండులో మరియు మహిళలు కసవు చీరలలో ఉంటారు.

పులికలి: ఈ అడవి మరియు రంగురంగుల జానపద ప్రదర్శనలో త్రిస్సూర్ వీధుల గుండా పులులు నృత్యం చేస్తున్నట్లు చిత్రీకరించబడిన పురుషులు. పులికలి అనేది ఒక ఆహ్లాదకరమైన మరియు రంగురంగుల నృత్యం, ఇక్కడ పురుషులు తమను తాము పులులలాగా చిత్రీకరించుకుని వీధుల గుండా నృత్యం చేస్తారు. ఇది బిగ్గరగా, క్రూరంగా ఉంటుంది మరియు త్రిస్సూర్‌లో ఓనం సమయంలో తప్పక చూడవ

వల్లం కలి (స్నేక్ బోట్ రేస్) : కేరళ బ్యాక్ వాటర్స్‌లో అద్భుతమైన పడవ రేసులు జరుగుతాయి, ఇందులో వందలాది మంది ఓర్స్‌మెన్‌లు పరిపూర్ణ లయలో పొడవైన పడవలను నడిపిస్తారు. వల్లం కాళి , లేదా పాము పడవల పోటీ. పొడవైన, సొగసైన పడవలు, రోవర్లు సంపూర్ణ సమకాలీకరణలో తెడ్డు వేస్తూ, కేరళ బ్యాక్ వాటర్స్ గుండా లయబద్ధమైన తుఫానులా దూసుకుపోతాయి. మీరు ఒక్కదాన్ని పట్టుకున్నా, శక్తి విద్యుత్తుతో నిండి ఉంటుంది.

తిరువతిర కలి: ఆనందం మరియు సోదరభావాన్ని సూచిస్తూ, దీపం చుట్టూ మహిళలు ప్రదర్శించే అందమైన సాంప్రదాయ నృత్యం.

కేరళలో ఓనం ఎక్కడ జరుపుకోవాలి:

తిరువనంతపురం, కొచ్చి, త్రిసూర్ మరియు అలప్పుజ - త్రిసూర్ (పులికలి కోసం), అలప్పుజ (పడవ పందేల కోసం), కొచ్చి (ఆధునిక ) మరియు తిరువనంతపురం (సాంప్రదాయ ఆలయ వేడుకలకు) అగ్రస్థానాలు. ప్రతి ప్రదేశం ఓనంను దాని స్వంత శైలిలో జరుపుకుంటుంది.

త్రిసూర్: ఆలయ కార్యక్రమాలకు మరియు ప్రసిద్ధ పులికలి (పులి నృత్యం) కు గొప్పది.

అలప్పుజ (అల్లెప్పీ): హౌస్ బోట్ బసలకు మరియు ప్రశాంతమైన బ్యాక్ వాటర్ వైబ్‌లకు అనువైనది.

కొచ్చి: షాపింగ్ మరియు కార్యక్రమాలతో ఆధునికమైనప్పటికీ పండుగ వాతావరణం

తిరువనంతపురం: సాంప్రదాయ వేడుకలు మరియు ఆలయ సందర్శనలు.

త్రిస్సూర్‌లో: పులికలి నృత్యం - ఇది అడవిగా, రంగురంగులగా మరియు మరపురానిదిగా ఉంటుంది.

ఓనం అనేది భారతదేశంలోని దక్షిణ రాష్ట్రమైన కేరళలో,రాష్ట్ర పండుగగా ఇది నూతన సంవత్సర దినోత్సవాన్ని గుర్తుచేస్తుంది మరియు దీనిని పంటల పండుగగా కూడా గుర్తిస్తారు.ప్రధానంగా కేరళ పండుగ అయినప్పటికీ, ఉత్తర ప్రదేశ్ (బలియా మరియు బావే), గుజరాత్ (భరూచ్) మరియు మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలు కూడా దీని ప్రాముఖ్యతను గౌరవిస్తాయి, అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు లేదా కేరళీయులు దూర ప్రాంతాల నుండి జరుపుకుంటారు. ఇపుడు కేవలం కేరళలోనే కాదు. ఓనం ఆనందం నెమ్మదిగా బెంగళూరు , ముంబై , దుబాయ్ వంటి నగరాల్లో కూడా, మలయాళీ సమాజాలు సాంస్కృతిక కార్యక్రమాలు, వంట పోటీలు మరియు మినీ-సద్యాలను నిర్వహిస్తాయి



**డా౹౹ ఈడ్పుగంటి పద్మజారాణి**

# జీవన ప్రయాణం



పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న వ్యాపారవేత్త పరశురాం. ఆయన ఏ రంగంలో అడుగుపెట్టిన అది బంగారంగా ఆయనకు కలిసొస్తుంది .చిన్నప్పటి నుండి ఆయన తన సొంత కాళ్ళ మీద నిలబడి ఇప్పుడు అత్యంత ధనవంతుడిగా ఉన్నాడు. తన చిన్ననాటి జ్ఞాపకాల గురించి కానీ, తాను పెరిగిన విధానం గురించి కానీ, ఎవ్వరికీ తెలియనివ్వలేదు. కనీసం భార్యకు కూడా తన తల్లిదండ్రుల గురించి, పెరిగిన వాతావరణం, చదువు ఇవి ఏవి పొడచూపలేదు. రాత్రుల్లో ఎప్పుడైనా తన విలాసవంతమైన మేడ పైన ఉన్న ఒక పెంట్ హౌస్ లో బార్ లోని ఓ సన్నని కుర్చీపై గాజు గ్లాసులో రెండు ఐస్ క్యూబ్స్ వేసుకుని, అందులో విదేశాల నుండి తెప్పించుకున్న విస్కీ రెండు పెగ్గులు వేసుకొని కాస్త మెల్లగా ఓ అరగంట తాగుతూ తనదైన లోకంలోకి విహరిస్తూ ఉంటాడు పరశురాం.

**********

"శ్యామలా.... నేను ముఖ్యమైన మీటింగ్ కోసం కర్ణాటక వెళ్తున్నా,నేను వెళ్లే ప్రాంతం అటవీ ప్రాంతం అదంతా సెల్ టవర్ సిగ్నల్స్ సరిగ్గా రాకపోవచ్చు తిరిగి వచ్చే దారిలో ఎప్పుడో ఒకసారి మీక ఫోన్ చేస్తా.... బాయ్" అంటూ వెళ్లి కార్లో కూర్చున్నాడు పరశురాం.

శ్యామలకు పరశురాం గురించి బాగా తెలుసు, ఆయనను పెళ్లయినప్పటి నుంచి బాగా అర్థం చేసుకుంది ఆమె. ఆయనకు ఆయన గురించి చెప్పే కన్నా ఆయనతో వెళ్తున్న డ్రైవర్ శ్యాంకు ఆయన బాగోగులు అన్నీ చెప్పింది శ్యామల. ఆయనకు ఏ సమయంలో ఏ ఆహారం ఇవ్వాలి, ఏ పండు రసాలు ఇవ్వాలి, ఏం తింటారు, ఏం తినరు ఇలా అన్ని వివరంగా ముందే చెప్పి పెట్టింది.

శ్యామ్ వాళ్ళ దగ్గర దాదాపు పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. ఇంతవరకు పరశురాం దగ్గర నుండి ఒక్క పలకరింపుకు కూడా నోచుకోని వ్యక్తి ,ఆయన శ్యామ్ తోనే కాదు ఇంట్లో, బయట తన దగ్గర పని చేసే వాళ్ల అందరి దగ్గర కూడా అలానే ఉంటారు.

పని వాళ్లకు ఏం కావాలో అన్ని ముందే జాగ్రత్తగా చూసుకుంటారు మేనేజర్ ధనుంజయ గారు.

ధనుంజయ్, శ్యాంకు ఓ వారం ముందరే ఈ ట్రిప్ గురించి పూర్తి వివరాలు చెప్పాడు.ఓ వారం పాటు ఎక్కడికి ఏ సమయంలో వెళ్లాలి, అక్కడ ఎంతసేపు ఉండాలి.ఇలా అన్ని వసతులతో సహా పూసగుచ్చినట్టు చెప్పాడు. అక్కడ ఏదైనా అవసరం అయితే వెంటనే తమ యజమాని వ్యాపార భాగస్వామి అయిన రామ్ గారి నెంబర్ కూడా ఇచ్చి ఉంచుకోమన్నాడు.

శ్యాంకు ఇదే మొదటి ప్రయాణం కాదు పరశురాం కంటి సైగలు, హావ భావాలను అర్థం చేసుకొని మరీ వేగంగా, సురక్షితంగా చేర్చగల పనిమంతుడు.

**********

కారు వేగంగా వెళుతోంది ,కాసేపు ఎవరితోనో ఫోన్లో మాట్లాడాడు పరశురాం . ఆపై కళ్ళు వాటంతట అవే నిద్రలోకి జారుకున్నాయి. అలసిపోయినప్పుడు దానంతట అదే వచ్చే నిద్ర ఐదు నిమిషాలైనా సరే ఉత్సాహాన్ని తెప్పిస్తుంది.

కళ్ళు కాస్త తెరిచి చూసేసరికి ఓ మంచి నిద్ర పట్టిన అనుభవం అతనికి కలిగింది. వాళ్ళ ప్రయాణం మొదలుపెట్టి అప్పటికే దాదాపు ఎనిమిది గంటలు గడిచిపోయింది.ముందుగానే అనుకున్న విధంగా ఓ మంచి రెస్టారెంట్ దగ్గర కారు ఆపాడు శ్యామ్.

" సార్ .....కాస్త ఏదైనా తినండి ఇక్కడ నుండి మనం చేరుకోవడానికి నాలుగైదు గంటలు పట్టొచ్చు, కాస్త రాత్రి కూడా అవుతుంది" అంటూ డోర్ వద్ద ఉన్న కిటికీ దగ్గర వచ్చి నిలబడి చెప్పాడు శ్యామ్.

తాను చెప్పింది ఆలోచించి కారు దిగి ఏసీ క్యాబిన్లోని టేబుల్ దగ్గరకు వెళ్లి కావలసినవి అన్ని చెప్పి తెప్పించుకుని తిన్నాడు పరశురాం.

శ్యామ్ ఏం తిన్నాడని గాని, తినమని కానీ చెప్పలేదు పరశురాం అతనికి ఇదేం కొత్త కాదు ఎవరికి కావలసినవి వాళ్ళు తింటారన్నది పరశురామ్ అభిప్రాయం.అందుకు తగ్గ ఏర్పాట్లు అన్ని ధనుంజయ్ ముందే చేసి ఉం టారన్న నమ్మకం కూడా ఆయనకు ఎక్కువ.

ఇద్దరూ ఎవరికి వారు కావలసినది తిన్న తర్వాత అక్కడ నుండి తమ ప్రయాణం మొదలుపెట్టారు. కారు సింగిల్ రోడ్డుపై వేగంగా కదులుతోంది.రద్దీగా ఉండే వెడల్పైన రోడ్ల నుండి సింగిల్ రోడ్డుకు మారింది వాళ్ళ ప్రయాణం. ఎదురుగా అడపాదడపా వాహనాలు వస్తున్నాయి.

వాహనం దట్టమైన అటవీ ప్రాంతంలోకి వెళ్ళింది. ఇంతసేపు తన ప్రతాపం చూపించిన సూర్యుడు ఇక్కడి చల్లదనానికి ఆకాశంలో మబ్బుల చాటున చేరుకున్నాడు. వాతావరణ ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశంలో మబ్బులు నల్లరంగుకు మారుతున్నాయి. కారుపై ఒక్కొక్క చినుకు ఒక్కొక్కటిగా మొదలై పడుతూ వేగాన్ని పెంచుతున్నాయి. వాటి శబ్దం లోపలికి స్పష్టంగా వినపడుతోంది.

ఇంకా గంటకు పైగా సమయం పడుతుంది అడవి మధ్యలోని ఆ రిసార్ట్ కు చేరుకోవడానికి, పరశురాం కూడా బయట వాతావరణాన్ని ఆసక్తిగా చూస్తున్నాడు.కారు అద్దం ముందున్న వైపర్స్ పడే వర్షపు నీళ్లను పక్కకు తొలగించలేకపోతున్నాయి. ముందున్న రోడ్డు కనపడనంతగా నీళ్లు ప్రవహిస్తున్నాయి.

ఏ వైపు రోడ్డు ఉందో, ఏ వైపు లోయ ఉందో, ఏ వైపు నుండి ఏ వాహనం వస్తుందో కనపడటం లేదు.

ఎదురుగా వచ్చే వాహనాల శబ్దాలు కానీ, వాటి ముందున్న లైట్లు కానీ కళ్ళకు ఏ మాత్రం కనపడటం లేదు. మొత్తం కళ్ళన్నీ నీళ్లతో నిండిపోయాయి. పక్కన కొండ వైపు ఏటవాలుగా ఉన్న మిట్ట ప్రదేశంలో ఓ నాలుగు చిన్న రేకుల ఇల్లు కనిపించాయి. ఆ ఇంటిముందు ఉన్న రోడ్డును కలుపుతూ ఒక సిమెంట్ రోడ్డు వేసుకున్నారు. శ్యామ్ వెంటనే ఆ రోడ్డు నుండి వాళ్ళ ఇంటిముందు కారు నిలిపాడు.

"సార్ ....ఈ వర్షం చాలా ఎక్కువగా పడుతోంది. రోడ్డు కనపడనడం లేదు. కాస్త తెరపిడిచాక వెళ్దాం, ఇక్కడ ఇల్లు కూడా ఉన్నాయి" అన్నాడు. మౌనంగానే తన అంగీకారాన్ని తెలిపాడు పరశురాం.

కారులో నుంచి దిగిన శ్యామ్ అక్కడ ఇంటిలోని వాళ్లకు తమ గురించి చెప్పాడు.వాళ్ళందరూ చుట్టుపక్కల కాఫీ తోటల్లో పనిచేసే వారు.

"అయ్యా, ఈ వాన ఇప్పట్లో తగ్గేలా లేదు ముందు వైపు రోడ్డు గుండా లోయల్లోకి వెళ్ళవలసి ఉంటుంది. వెళ్లడం చాలా కష్టం, ఆగాక వెళ్ళండి అందులోనూ పెద్ద పెద్ద చెట్లని రోడ్డుపై గాలికి పడుతుంటాయి.కాబట్టి కాస్త నిదానంగా వర్షం తగ్గాక వెళ్లడం మంచిదని చెప్పారు వాళ్లు.

వాళ్ల మాటల్ని చెప్పిన శ్యామ్, పరశురాంను వాళ్ళ ఇంటిముందు వేసిన చిన్నపాటి వసారాలో కుర్చీ పైన కూర్చొని చెప్పాడు. కాసేపు ఇష్టపడని పరుశురాం ఎంతసేపటికీ, బయట వాన తగ్గకపోవడంతో కాసేపు అలా బయటకు వచ్చాడు.

సెల్ఫోన్లో సిగ్నల్స్ రాలేదు. చార్జింగ్ కూడా అయిపోవస్తోంది, ఖాళీగా తనకోసం ఉంచిన కుర్చీలో అలా మెల్లగా వచ్చి కూర్చున్నాడు. అటువైపు రెండో మూల చివరన నిల్చ నిల్చున్నాడు శ్యామ్.

ఆ ఇల్లు అంతా ఒకే గది అందులోనే వాళ్ళ వంటిల్లు, అందులోనే పడుకోవడం, వస్తువులన్నీ కూడా అక్కడే బయటకు కనబడుతున్నాయి, కానీ బాత్రూం మాత్రం కాస్త ఇంటి బయట వెదురు బొంగులతో చేసుకున్నట్టున్నారు.

ఒక్క దీపం వెలుగు ఇల్లంతా వ్యాపించి ప్రకాశవంతంగా కనబడుతోంది. ఆ దీపం వెలుగు చూడడానికి చాలా కొత్తగా మనసుకు కళ్ళకు, ప్రశాంతంగా అనిపించింది పరశురాంకు, ఆ దీపానికి కాస్త దగ్గరగా ఒక పిల్లాడు పుస్తకం పట్టుకొని చదువుతున్నాడు. వాడ్ని ఆనుకొని కూర్చున్నాడు వాళ్ళ నాన్న, ఓవైపు పొయ్యిపై ఏదో వండుతూ ఆ పిల్లాడినే చూస్తోంది వాళ్ళ అమ్మ.

"ఔను... పిల్లలు ఏం చదువుతున్నారు? అన్నది అంత శ్రద్ధగా దగ్గరుండి గమనిస్తే వాళ్ళు కూడా చదవడానికి శ్రద్ధ చూపిస్తారు. వాళ్లను ఎక్కడో గదిలోనో లేదా ట్యూషన్లలోనో వదిలేస్తే వాళ్లకు కూడా అమ్మానాన్నలు మనల్ని గమనించడం లేదన్న భావన కలుగుతుంది. దాని వలన నష్టపోయే ప్రమాదం ఉంది.

ఇదంతా పరశురాం మదిలో గతాన్ని కదుపుతోంది.

తన తల్లిదండ్రులు చదువు లేకపోయినా రోజు పని నుండి వచ్చిన వెంటనే తాను చదువుతున్నానా? లేదా? అని చూసేవారు వారికి నేను చదివేది అర్థం కాకపోయినా దాని గురించి వాకబు చేసేవాళ్లు, వాళ్లు చనిపోయాక ఎవరూ పట్టించుకోకపోవడంతో తనకు సరిగా చదువు అబ్బక పోవడంతో, సమాజంలో ఏదో సాధించాలన్న తపన ఉండబట్టి, వ్యాపారాలు చేస్తూ సంపాదనకు లోటు లేకుండా ఉన్నాడు. కానీ తను అంత పెద్ద భవనం కట్టినా అందులో ఇప్పటి వరకు తన పిల్లలు ఏం చదువుతున్నారు? ఎలా చదువుతున్నారు? అన్నది తాను ఇన్ని రోజులు పట్టించుకోలేదు. ఇదంతా తాను తెలియక చేస్తున్న పని కాదు , తెలిసి చేస్తున్న తప్పు. తాను కష్టపడటం, ఇన్ని ఆస్తులు సంపాదించడం, నిరంతరం వ్యాపార అభివృద్ధి కోసం తపించడం ఇదంతా ఎందుకు? నా తదనంతరం వాళ్ళ కోసమే కదా, అలాంటి వాళ్ళని నేను సక్రమమైన దారిలో ఉన్నారా? లేదా? అని చూడకుండా ఉండటం తప్పే కదా అనుకుంటూ అతనికి తెలియకుండానే అన్ని ఆలోచనలు ఒక్కొక్కటిగా మెరుపుల్లా మనసులో కుటుంబం పైకి మళ్ళాయి.

వర్షం కాస్త సన్నబడింది. చీకటి దట్టంగా మారింది.తాము వెళ్లాల్సిన గమ్యం దగ్గరే కావడంతో అటువైపు కారు లైట్ వెలుతురుతోనే నెమ్మదిగా కదిలి చేరారు. అని ముగించుకుని ఇంటికి వచ్చాడు పరశు రాం.

వచ్చి రాగానే "ఆకాష్ ఎక్కడ ? పూర్ణిమ ఏం చేస్తోంది?" అన్నాడు శ్యామలతో.

శ్యామలకు ఒక్క క్షణం నోట మాట రాలేదు. అసలు ఇదంతా అడుగుతున్నది ఆయనేనా ఇప్పటివరకు వినని కొత్త కొత్త మాటలు ఆమెకు ఆశ్చర్యాన్ని తెప్పిస్తున్నాయి."ఉన్నారు" అన్నది మెల్లగా,

"రమ్మని ఇద్దరినీ ..." అన్నాడు ఆమె వైపు చూసి, లోపలికి వెళ్లిన శ్యామల పిల్లలిద్దరిని పిలుచుకుని వచ్చింది.

అమ్మ వెంట నాన్న దగ్గరికి వచ్చి పక్కనే నిలబడ్డారు ఇద్దరూ, శ్యామ్ అప్పుడే కారులో నుంచి ఏదో పెద్ద కవర్ తీసుకొని వచ్చాడు. ఇద్దరినీ పిలిచి ఇదిగోండి అంటూ చెరొక చాక్లెట్ బాక్స్ చేతికి ఇచ్చాడు పరశురాం.

నాన్న తమకు ఇలా కొనివ్వడం చాలా ఆశ్చర్యంగా ఉంది వాళ్లకు, వాళ్ల ముఖాలు ఒక్కసారిగా వెలిగిపోయాయి.

"స్కూలుకు వెళ్లి బాగా చదువుకోండి" అన్నాడు.

" సరే నాన్న..." అంటూ హుషారుగా లోపలికి వెళ్లారు ఇద్దరు.

పిల్లల్లోని ఆనందం చూసి కళ్ళు తిప్పుకోలేక పోయింది శ్యామల.

ఇంతలో అక్కడ నుండి బయటకు వెళ్ళబోయాడు శ్యామ్.

"శ్యామ్..... ఇదిగో మీ పిల్లలకు ఇవ్వు " అంటూ ఓ చాక్లెట్ బాక్స్ చేతికి ఇచ్చాడు పరశురాం

శ్యామ్ కు ఇదంతా నమ్మసక్యంగా లేదు. అసలు ఎప్పుడూ మాట్లాడని వ్యక్తి పిలిచి తన పిల్లలకు ఇవ్వడంతో అతని మనసు నిండిపోయింది. నెలనెలా జీతం తీసుకునేటప్పుడు కూడా లేని ఆనందం ఇప్పుడు నిండుగా అతనిలో కనపడుతోంది.

పరశురాం ఇప్పుడేం కొత్తగా మారలేదు. అతనిలో దాగున్న సున్నితత్వాన్ని నిద్ర లేపాడు అంతే. అతను ఇప్పటివరకు ఎవరితో మాట్లాడకపోయినా, ఎవరిని అవమానించలేదు.

పిల్లల చదువులు తన భార్య చూసుకుంటుందిలే అన్న అలసత్వం తప్ప తాను దాని గురించి ఆలోచించకూడదు అని మాత్రం కాదు.

ఎందుకో సమయం అందరిలోనూ సంతోషాన్ని నింపింది. వాళ్ళందరి మధ్య వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.సంతోషం వాళ్ళ జీవితాల్లో ఒక భాగం అయిపోయింది.

**సింగంపల్లి శేష సాయి కుమార్**
**8639635907**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం అనుబంధం
31.08.2025

ఈ వారం ప్రేక్షకులను అలరించేందుకు మలయా ళ ఫాంటసీ థ్రిల్లర్ 'కొత్త లోక – చాప్టర్ 1: చంద్ర' థియేటర్లలోకి వచ్చింది. ఇది భారతదేశంలో మొట్టమొదటి మహిళా సూపర్ హీరో సినిమా. వేఫేరర్ సినిమాటిక్ యూనివర్స్లో మొదటి భాగం. కల్యాణి ప్రియదర్శన్ నస్లేన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సూపర్ హీరో సినిమాకు డోమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. మలయాళం, తెలుగు, తమిళం భాషల్లో థియేటర్ల లోకి వచ్చిన ఈ మూవీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో రివ్యూలో తెలుసుకుందాం పదండి.

**కథ**

"కొత్త లోక %–% చాప్టర్ 1: చంద్ర" గిరిజన యువతి కల్లియాన్కట్టు నీలీ (కల్యాణి ప్రియదర్శన్) చంద్రగా మారి, బెంగళూరులో అవయవ వ్యాపారం నడిపే మాఫియాను ఎదుర్కొనే కథ. ఆమె ఒక లక్ష్యంతో బెంగళూరుకు వెళ్లి, సన్నీ (నస్లేన్ కె. గఫూర్)ని కలుస్తుంది. అంతలోనే ఇన్స్పెక్టర్ నచియప్ప (శాండీ మాస్టర్) టీం, మరోవైపు మాఫియా ఆమెను టార్గెట్ చేస్తారు. ఈ క్రమంలోనే చంద్రను మాఫియా కిడ్నాప్ చేసి, బలవంతంగా మత్తు ఇంజెక్షన్ ఇస్తుంది. చేతన్ (టోవినో థామస్), మరో యుద్ధ వీరుడు (దుల్కర్ సల్మాన్)ల ఎంట్రీలు కథను మలుపు తిప్పుతాయి. సౌబీన్ షాహిర్ స్పెషల్ అప్పీరియన్స్ థ్రిల్ను జోడిస్తుంది. అసలు నీలీ ఎందుకు చంద్రగా మారింది? ఆమె గతం, ఆమెకున్న వ్యాధి ఏంటి? ఆమె లక్ష్యం విజయవంతమైందా? అనేది స్టోరీ.

**విశ్లేషణ**

భారతీయ సినిమాలో ఫస్ట్ లేడీ సూపర్ హీరో కథగా "లోకా చాప్టర్ 1: చంద్ర" మూవీతో దర్శకుడు చేసిన బోల్డ్ ప్రయత్నాన్ని మెచ్చుకుని తీరాల్సిందే. డైరెక్టర్ డొమినిక్ అరుణ్%ొ% గిరిజన యువతి నీలీని ఒక దేవతగా, తర్వాత చంద్రగా మార్చి, బెంగళూరు మాఫియాతో జరిపే పోరాటాన్ని ఆకర్షణీయంగా చిత్రీకరించారు. అయితే నీలీ గతం, చంద్రగా మారిన కారణాలు స్పష్టంగా వివరించకపోవడం కథ కన్ఫ్యూజింగ్ గా సాగుతుంది. చంద్ర వ్యాధి, గతం గురించి వివరంగా చెప్పకపోవడం అనేది ఆడియన్స్ ను ఎమోషనల్ గా డిస్కనెక్ట్ చేస్తుంది. అయితే వేఫేరర్ సినిమాటిక్ యూనివర్స్లో ఇదే మొదటి సినిమా. అప్ కమింగ్ సినిమాలలో మేకర్స్ ఆ క్లారిటీ ఇస్తారని ప్రేక్షకుడు సరిపెట్టుకోక తప్పదు. ఇక అక్కడక్కడా కొన్ని సీన్స్ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది.

నిమిష్ రవి సినిమాటోగ్రఫీ బెంగళూరు డిస్టోపియన్ వాతావరణాన్ని అద్భుతంగా తెరపై ఆవిష్కరించింది. జేక్స్ బిజోయ్ బ్యాక్గ్రౌండ్ స్కోర్, మాంటేజ్ సాంగ్లు థ్రిల్ను ఎలివేట్ చేశాయి. యానిక్ బెన్ రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు, ముఖ్యంగా చంద్ర మార్షల్ ఆర్ట్స్ ఫైట్స్ బాగున్నాయి. దుల్కర్ సల్మాన్ నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ హై-క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్ను అందించింది.

కల్యాణి ప్రియదర్శన్ చంద్రగా ఆకట్టుకుంది. ఆమె యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ ఈ చిత్రాన్ని వన్-వుమెన్ షోగా మార్చాయి, నస్లేన్ కె. గఫూర్ సన్నీగా




సపోర్టింగ్ రోల్లో,.శాండీ మాస్టర్ ఇన్స్పెక్టర్ నచియప్పగా విలన్ షేడ్లో అదరగొట్టారు, టోవినో థామస్ (చేతన్), దుల్కర్ సల్మాన్ (యుద్ధ వీరుడు) గెస్ట్ ఎంట్రీలు, సౌబీన్ షాహిర్ స్పెషల్ అప్పీరియన్స్ కథకు థ్రిల్లింగ్ గా మార్చాయి.

ప్లస్ పాయింట్స్ః నటన, విజువల్స్, యాక్షన్, మ్యూజిక్, నిర్మాణ విలువలు, గెస్ట్ ఎంట్రీలు

మైనస్ పాయింట్స్ః సాగదీత సన్నివేశాలు, ఎమోషనల్ కనెక్టివిటీ మిస్ అవ్వడం,కన్ఫ్యూజింగ్ స్క్రీన్ ప్లే

**మొత్తానికి**%"కొత్త లోకఃచాప్టర్ 1: చంద్ర" ఒక పవర్ఫుల్ మహిళా సూపర్ హీరో కథ. ఈ వీకెండ్ ఫ్యామిలీతో థియేటర్లలో ఈ మూవీని చూసి చిల్ అవ్వొచ్చు.

---




'రాజాసాబ్' దర్శకుడు మారుతీ సమర్పణలో సత్య రాజ్ ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఉదయభాను ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించడం సినిమాకి మొదటి నుండి ప్రత్యేక ఆకర్షణ చేకూర్చింది. మరి కథ, కథనాలు ఆ రేంజ్లో మెప్పించాయో లేదో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :

**కథ:**

చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడంతో మనవరాలికి తానే అమ్మ, నాన్న అవుతాడు సైకాలజిస్ట్ శ్యామ్ కతు (సత్య రాజ్). ఆమె పేరు నిధి (మేఘన). అయితే ఊహించని విధంగా ఆమె ఒక రోజు మిస్ అవుతుంది. దీంతో పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇస్తాడు. తాను కూడా మరో పోలీస్(సత్యం రాజేష్) తో కలిసి గాలిస్తుంటాడు. ఈ క్రమంలో ముందు వెనుక ఏం జరుగుతుందో చూపిస్తూ ఉంటారు.ఈ క్రమంలో రామ్ (వశిష్ట ఎన్ సింహా), దేవ్ (క్రాంతి కిరణ్) పాత్రలు కూడా పరిచయం చేస్తుంటారు. వీళ్ళు ఫ్రెండ్స్ అయినప్పటికీ కష్టపడి పని చేసి వచ్చిన డబ్బుతో విదేశాలకు వెళ్లాలని రామ్ అనుకుంటాడు.కానీ అనుకున్న టైంకి డబ్బులు దొరక్కపోవడంతో అతను క్రైం చేసి సంపాదించాలని డిసైడ్ అవుతాడు. అతని ఫ్రెండ్ దేవ్ కూడా ఈ క్రైమ్స్ లో పార్ట్నర్ అవుతాడు. వీళ్ళకి నిధి మిస్సింగ్ కి సంబంధం ఏంటి? మధ్యలో వాకిలి పద్మ (ఉదయభాను) దాసన్న (మొట్ట రాజేంద్రన్) ..ల పాత్రలు ఏంటి? వంటి ప్రశ్నలకు సమాధానమే మిగిలిన సినిమా.

విశ్లేషణ :

మహా భారతంలో బార్బరీకుడు పాత్ర గురించి ఎక్కువ మంది మాట్లాడుకోరు. అతని 3 భాణాలకి ఉన్న ప్రత్యేకత కూడా చాలా మందికి తెలీదు. అయితే మన కథలో బార్బరీకుడు సత్యరాజ్. తన మనవరాలు కనిపించకుండా పోవడానికి? అందుకు కారణమైన వారికి బుద్ధిచెప్పేందుకు అతను ఏం చేశాడు? అనే దానికి కథని లింక్ చేసిన విధానం బాగుంది.దర్శకుడు మోహన్ ఐడియాకి మెచ్చుకోవచ్చు.మైథలాజిలో ఒక పాత్రను తీసుకుని దాని చుట్టూ ఈ తరానికి కనెక్ట్ అయ్యేలా, ముఖ్యంగా మెసేజ్ ఇచ్చే మంచి కథని డిజైన్ చేసుకోవడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. కానీ కథనం మాత్రం వీక్ గా చాలా వరకు కన్ఫ్యూజ్ చేసే విధంగా ఉంటుంది. దాని విషయంలో కనుక జాగ్రత్తలు తీసుకుని ఉండుంటే కచ్చితంగా సినిమా స్థాయి మరో రేంజ్లో ఉండేది.'థ్రిల్లర్ సినిమాల్లో కథనం ఇలాగే ఉంటుంది కదా' అని చాలా మంది అనుకోవచ్చు. కానీ అలాగే ఉన్న థ్రిల్లర్ సినిమాలు ఆడియన్స్ ను ఫోన్లు వైపు చూడనివ్వవు. కానీ ఈ 'త్రిబాణధారి బార్బరిక్' కి వచ్చేసరికి రన్ టైం 2 గంటల 8 నిమిషాలే ఉన్నప్పటికీ 'ఏంటి ఇంకా ఇంటర్వెల్ రాదు' 'ఇంకా ఎంత సేపటికి క్లైమాక్స్ వస్తుంది?' వంటి ప్రశ్నలు సినిమా చూస్తున్నప్పుడు మన మైండ్లో రన్ అవుతూనే ఉంటాయి.అయితే క్లైమాక్స్ లో వచ్చే ట్విస్టులు అప్పటివరకు ఉన్న ఒపీనియన్ ను మార్చేందుకు ప్రయత్నిస్తాయి. ఇక టెక్నికల్ టీం విషయానికి వస్తే.. నిర్మాత నటీనటుల పారితోషికాలకే ఎక్కువ బడ్జెట్ పెట్టారు అనిపిస్తుంది. అందువల్ల టెక్నికల్ టీం పై భారం పడింది. మ్యూజిక్ బాగుంది. పాటలు చూస్తున్నప్పుడు బాగానే అనిపిస్తాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా ఓకే.

నటీనటుల విషయానికి వస్తే.. సత్యరాజ్ ఎప్పటిలానే తన మార్క్ నటనతో ఆకట్టుకున్నారు. ఉదయభానుకి మంచి పాత్ర దొరికింది. కానీ ఆమెకు స్క్రీన్ స్పేస్ తక్కువగా ఉండటం గమనార్హం. బహుశా ఎడిటింగ్లో ఆమె పార్ట్ కి సంబంధించిన సన్నివేశాలు కట్ చేసినట్టు ఉన్నారు. వశిష్ఠ సింహా బాగానే చేశాడు కానీ.. ఎందుకో ఇతన్ని విలన్ గా చూసుండటం వల్ల లవర్ బాయ్ గా, యూత్ గా యాక్సెప్ట్ చేయడం కష్టంగా అనిపించింది. పాప మేఘన, కార్తికేయ బాగానే చేశారు. వీటీవీ గణేష్ ఈ మధ్య మారుతీ సినిమాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాడు. అతని పాత్ర ఇరికించినట్టే ఉంది. సత్యం రాజేష్ వంటి వాళ్ళు ఓకే.

ప్లస్ పాయింట్స్ః కథ, క్లైమాక్స్, టెక్నికల్ టీం వర్క్, మంచి మెసేజ్

మైనస్ పాయింట్స్ః స్క్రీన్ ప్లే, సాగదీత

మొత్తంగా.. 'త్రిబాణధారి బార్బరిక్' మంచి పాయింట్ తో రూపొందిన సినిమా స్క్రీన్ ప్లే పై ఇంకాస్త శ్రద్ధ వహించి ఉంటే.. సినిమా యూనిట్ ఆశించిన ఫలితాన్ని దక్కించుకునేది. ఇప్పటికైతే పర్వాలేదు అనే పదంతోనే సరిపెట్టేసేలా ఉంది

---

# దేశమంటే....(కథ)

నాకు డబ్బు కోసం అత్యవసర పరిస్థితి వచ్చింది.ఎవరినీ అడిగే అవకాశం లేదు.అంత పెద్ద మొత్తం లో వెంటనే ఇవ్వగలిగే వాళ్లూ ఎవరూ లేరు.ఇక మిగిలింది ఒకటే..ఆ పొలం అమ్మడం.అదైనా వెంటనే అమ్ముడవుతుందన్న గ్యారంటీ లేదు.అయినా ఆ ఆప్షన్ ఒకటే మిగిలింది.అది కొనడానికి పడ్డ కష్టం,వదులుకున్న స్నేహం అన్నీ గుర్తుకు వచ్చాయి.అది ఐదేళ్ల క్రిందటి మాట.

***      ***

మా ఆవిడని ' బంగారం ' అని ముద్దుగా పిలుస్తాను కానీ బంగారం లక్షణాలు ఏమీ లేవు.వజ్రం అంటే సరిపోతుంది.కఠినం.ఆలోచన,మాటల్లో కుండలెన్నో బద్దలవుతుంటాయి.

పోనీ తనకు అందరిలా బంగారం అంటే ఇష్టమా అంటే అదీ కాదు..తనకి అది మట్టి తర్వాతే.ఎంత ఇష్టమంటే అన్నప్రాసన రోజు నా కొడుకు దగ్గరున్న పుస్తకం,పలక, నగా అన్నీ వదిలి,కొంచెం దూరంలో ఉన్న మట్టి ముద్ద దగ్గరకు పాక్కుంటూ పోయి పట్టుకున్నప్పుడు తను ఎగిరి గంతేసింది.' పోనీ లెండి,వీడైనా కొంచెం భూమి సంపాదిస్తాడు.మీలాగా కాదు ' అంటూ.

ఎవరైనా చదువులు చదివి ఉద్యోగం వెలగబెడితే బాగుణ్ణు అనుకుంటారు కానీ ఇలా కూడా అనుకుంటారా అని వచ్చిన వాళ్ళు ముక్కున వేలేసుకున్నారు.

పెళ్లి అయిన పదేళ్ళూ ఒకటే పోరు..' ఒక ఎకరం పొలం ఎక్కడైనా కొనొచ్చు కదా! చక్కగా కాయగూరలైనా సాగు చేయొచ్చు. ఎప్పుడూ పెళ్ళాం మాట పట్టదు మీకు ' అంటూ.

నాకు మాత్రం ఆ కోరిక తీర్చాలని ఉండదా! కానీ సంపాదన ఆస్తులు కొనేటంత ఎక్కడ? ఎప్పుడిది అప్పుడే. మళ్లీ నెల జీతం కోసం ఎదురు చూపే.

ఒక సారి విసిగిపోయి అన్నాను " నీకెందుకంత పొలం పిచ్చి? ఉన్నా అందులో దిగి వ్యవసాయం చెయ్యగలవా?"

" చెయ్యలేకపోవచ్చు.కానీ స్వంత భూమి అంటే అది మన అస్తిత్వం.చిరునామా.మన పొలంలో మనం నాటిన మొక్కలు పెరిగి మనకు తిండిలో సాయ పడడం అంటే...మీ కర్థం కాదు లెండి."

" నీకు మనుషులు కన్నా మట్టి ఎక్కువైపోయింది.ఏం చేస్తాం.అసలు 'దేశమంటే మట్టికాదోయి ' పాఠం చిన్నప్పుడు చదివావా?"

" ఏడ్చినట్టుంది.దేశమంటే మట్టే. మనుషులు ఆ తర్వాతే.అటు హిమాలయాలు,ఇటు హిందూ మహా సముద్రం ఉంటేనే భారత దేశం అంటారు.కానీ మీరంతా కట్టకట్టుకొని వెళ్లి ఎడారిలో కూర్చుంటే ఆ నేల ను దేశం అనరు.అర్థమైందా?" తిరిగి రిటార్డ్ ఇచ్చింది.

చివరకి నాకే అనిపించింది.అప్పు చేసైనా ఎక్కడో ఒక చిన్న పొలం కొనిస్తే తన కల తీరుతుంది కదా అని.జీతం,పొదుపు, మిగులూ, తగులూ అన్నీ కలిపితే ఒక అమౌంట్ వరకూ భరోసా దొరికింది. అక్కడి నుంచీ వేటలో పడ్డాను.అన్నీ కుదిరి పొలం దొరకడం ఎంత కష్టమో అర్థమైంది. భూమి దొరికితే,దాని ధర ఆకాశం లో ఉండేది.చవక ధర అనిపిస్తే,దాని పత్రాలు సందేహాస్పదంగా ఉండేవి.

మా చిన్ననాటి మిత్రుడు భూముల రిజిస్ట్రేషన్ అవీ చూస్తుంటాడు.ఎక్కడైనా ఉంటే చూడమన్నాను.పాపం.అతనికి అదొక్కటే చాలా కష్టమై పోయింది.కళ్ల ముందే వందలాది అమ్మకాలు, కొనుగోళ్లు సాగుతున్నా నాకోసం చూడడం కష్టమైపోడానికి కారణం నా దగ్గర కమిషన్ తీసుకోడం కుదరదని కావొచ్చు.మా బంధువుల చెవిలో వేశాను. విచిత్రంగా వాళ్ల కోసమైతే దొరుకుతుండేవి గానీ మా వరకూ వచ్చేటప్పటికి ' ఇప్పుడెవరూ అమ్మడం లేదు' అనే వారు. ఆప్యాయతలు ఒలికిస్తూ చెప్పినా వెనక అసూయ కనబడుతుండేది.ఎవరు బాగుపడినా ఫరవాలేదు కానీ తెలిసిన వారు బాగుపడితే మనసుకెంత కష్టమో!

అలా ప్రయత్నం మీద ప్రయత్నం చెయ్యగా ఒక పొలం అమ్మకానికి వచ్చింది. వాళ్ళకేదో అవసరం పడి రీజనబుల్ రేటు కే మాట్లాడుకున్నాం. డబ్బు రెడీ చేసుకున్నాను. ఇంక కొందామనుకునే లోగా మిత్రుడు సుబ్బారావు ఫోన్ చేశాడు.

" ఒరేయ్.మా మిసెస్ కి ఎమర్జెన్సీ ఆపరేషన్.డబ్బులు సర్దుబాటు అవ్వడం లేదు.ఏమైనా చూడగలవా?"

" అయ్యో, సారీ రా.లేవు గానీ ప్రయత్నిస్తాను. మళ్లీ రేపు మాట్లాడదాం.ఈలోగా నువ్వు కూడా అన్ని రకాలుగా ట్రై చెయ్యి. డోంట్ వర్రీ."

అన్నానే కానీ గిల్టీ గా ఉంది.పొలం కోసం దాచిన డబ్బులున్నాయి కదా.

తర్వాత రోజు మొహం చాటేసి తిరిగాను.రెండ్రోజుల్లో పొలం కొన్నాను.సుబ్బారావు మిసెస్ పరిస్థితి ఎలా ఉందో కూడా కనుక్కోలేదు.ధైర్యం చాలక.

లిలిలి    లిలిలిలి

ఈ ఐదేళ్ళలో ఇంటి కన్నా పొలం పదిలం అయింది.వ్యవసాయం లో ఆనందం నాకూ అనుభవమైంది. శ్రీమతి కి ఎటూ ఇష్టమైన వ్యాపకమే.ఆమెను ఉత్తమ మహిళారైతు గా గుర్తిస్తూ ఎవరైనా బహుమతి ప్రకటించినా ఆశ్చర్యం లేదు.ఆనందం,తృప్తి,లాభం తెస్తూ ఆమెకి ఎంతో ఇష్టమైన ఆ పొలాన్ని నేడు అమ్మక తప్పకపోవడం బాధ గానే ఉంది.కానీ వేరే దారి లేదు కదా! అదే మాట ఆమెతో అన్నాను.

"రేపు చూద్దాం లెండి.ప్రస్తుతానికి ప్రశాంతం గా పడుకోండి "అంది.

***      ***

ఉదయాన్నే సుబ్బారావు కొడుకు వచ్చాడు.పిచ్చాపాటీ అయ్యాక ' నాన్న గారు మీకు డబ్బు అవసరమని,ఇచ్చి రమ్మని ఇవి పంపారు.తను రావాల్సింది కానీ ముంబై లో ఉన్నారు. అర్జంట్ అంటే వచ్చాను' అంటూ బ్యాగ్ ఇచ్చాడు.

నాకు అయోమయంగా ఉంది.పైగా సుబ్బారావు పట్ల సమయానికి ఆదుకోలేక పోయానన్న బాధ కూడా ఉంది.

' ఎలా తెలిసింది? ' అంటూ గొణిగాను.

" మీరు చెప్పక పోయినా ఆంటీ చెప్పారు.అయినా మీరు చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోరు.అమ్మానాన్న మిమ్మల్ని ఎప్పుడూ తలుస్తారు.ఆ రోజు మీరు ఆ సాయం చెయ్యకుంటే అమ్మ ప్రాణమే కాదు కుటుంబమే తుడుచుకు పోయేది. అంటుంటారు."

నా అయోమయం మరింత పెరిగింది.ఆ అబ్బాయి వెళ్ళాక మా ఆవిడ చెప్పింది.

" మనం పొలం కొంటున్న టైమ్ లో సుబ్బారావు వచ్చారు..మీ ఫోన్ కలవడం లేదు.మీతో ఆల్రెడీ చెప్పారని.. వాళ్ల మిసెస్ ఆపరేషన్ గురించి. నాకు అర్థమైంది.మీరు కావాలనే ఆయన్నుండి తప్పించుకు తిరుగుతున్నట్లు.అందుకనే నా నగలమ్మి డబ్బులు సర్దుబాటు చేశాను.తర్వాత తీర్చేశారు."

' హమ్మయ్య' గుండె భారం దిగింది.

"మరి నాతో చెప్పలేదేం?"

" చెప్పినా మీరు కాదనే వారా? అయినా నా నగల గురించి కూడా మీకు చెప్పాలా?"

" సరే గానీ. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అలా ఎలా ఇచ్చేసావ్. శుక్రవారం,లక్ష్మీవారం సెంటిమెంట్ అంటూ రూపాయి కూడా ఎవరికీ ఆ రోజు ఇవ్వవు కదా!"

" నాకు బంగారం ఇష్టమే.అంత కన్నా ముఖ్యం మట్టి.. ప్రకృతి. వీటన్నింటి కంటే ఎక్కువ మనుషులు..వారి ప్రాణాలు."

మా ఆవిడ మరింత అందంగా,హుందాగా కనబడింది.తను వజ్రం కాదు.బంగారమే. మేలిమి బంగారం.

'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..ఇలాంటి మంచి ముత్యాలోయ్' గురజాడ మాట ను సరిదిద్దుతూ బ్యాంక్ వైపు అడుగులేశాను.

సమాప్తం

డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ.
9440836931.

సూర్య
www.suryaa.com
31.08.2025



# 31. 8.2025 నుంచి 6.8.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## మేషరాశి



**అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు కృతిక 1వ పాదము**

వారం ప్రారంభంలో చంద్రుడు అష్టమ స్థానంలో సంచారం ఫలితాంశములను గమనించగా ఆరోగ్యము తగిన శ్రద్ధ తీసుకోవాలి. మానసిక ప్రశాంతతను పెంపొందించు కునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి. వృత్తిపరమైన విషయాల్లో తగిన శ్రద్ధ తీసుకొని ముందుకు వెళ్లాలి. ఆధ్యాత్మికత పెరుగుతుంది, దైవచింతన సంకల్పబలంతో అనుకున్నది సాధిస్తారు. జీవిత భాగస్వామి కుటుంబసభ్యులకి సహకారం, మీ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక విషయాలు, మైత్రి బంధాలు బల పడతాయి. ఆర్థిక సంబంధమైన విషయాలలో వాగ్వాదాలలో, అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, వైరాగ్యాన్ని అధిగమించాలి. విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నతవిద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళన, అశాంతి

## వృషభరాశి



**కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా మీ చుట్టూ ఉన్న సంఘంలో గుర్తింపు గౌరవం, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతా యి. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. వారం మధ్యలో ప్రయాణాల్లో చికాకుల్ని, అధిగమించాలి. ముఖ్యమైన విషయాలు వాయిదా మానసిక అశాంతి. ఆకస్మికంగా అనవసరమైన ఖర్చు, ఆరోగ్య సంబంధమైన విషయాలలో శ్రద్ధ, వృత్తి, సంతాన సంబంధమైన విషయాలు తో అధిక శ్రమ

## మిధునరాశి



**మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో రుణాలు చెల్లిస్తారు, శ్రమతో వృత్తి నిపుణ్యాలను పెంచుకుంటారు. కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు సామాన్యము. ఆరోగ్యం సామాన్యముగా ఉంటుంది, ఇబ్బందిపేట్టే వ్యక్తులతో చికాకులు, సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి. కంటి ఆరోగ్యంలో శ్రద్ధ తీసు కోవాలి, ఆహార నియమాలు పాటించాలి, ఆకస్మిక విమర్శలకు, సోదర వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మధ్యవర్తిత్వం పనికిరాదు. వారం చివరిలోనూతన వృత్తులకు ప్రయత్నం చేసేవారికి మంచి అవకాశాలు. ప్రయాణాలకు అవకాశంవృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు. ఆలోచనలు ఫలిస్తాయి, ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి.

## కర్కాటక రాశి



**పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో మానసిక ప్రశాంతత తక్కువ. శ్రమ అధికం.విద్యార్థులకి అలక్ష్యము తగదు. సంతాన సంబంధ విషయాలలో, నూతన ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ఆలోచనలు చేస్తారు, దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశాములు. కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. ఇతరుల సహకారాన్ని తీసుకునేటప్పుడు వైరాగ్య ధోరణిని వదిలేయాలి. తోబుట్టువులు తో వైరికి దూరంగా ఉం డాలి. ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి.వారము చివరిలో ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా శ్రమ ఫలి తాలు ఇస్తాయి. పౌరుషం పెరుగుతుంది ఆకస్మిక విషయాలు,

## సింహరాశి



**మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము**

వారం ప్రారంభంలో గమనించగా వృత్తి పరమైన విషయాల అభివృద్ధి, కొరకు తీవ్రంగా ప్రయత్నం చేస్తా రుగృహ వాతావరణం అసౌకర్యంగా ఉంటుంది, అసంతృప్తి అధికంగా ఉంటుంది. స్త్రీ సంతానం అభివృద్ధి విద్యా ర్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. పురుష సంతానం మీద, వారి అలవాట్లు, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని కేటాయించాలిమానసిక ప్రశాంతత కొంత తక్కువగా ఉంటుంది. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. వారం చివరిలో పనులు కొంతవరకు ముందు కదులుతాయి. భాగస్వామి సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు

## కన్యారాశి



**ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా ప్రయాణాలలో అధికశ్రమ, నూతన వ్యక్తుల పరిచయాలు. మిత్ర, సోదర వర్గముతో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. దగ్గర ప్రయాణాలకు అవకాశం, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. వ్యక్తిగత ఆరోగ్యవిషయంలో, అధికఖర్చులు, వృత్తిపరమైన చికాకులు,ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం.తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. ఆరోగ్య, వాహన విషయాలు జాగ్రత్త. వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం

## తులారాశి



**చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా చంద్రసంచారముతో ఆర్థిక విషయాలలో అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి.జీవిత భాగస్వామితో, కుటుంబములోని సభ్యులతో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి. మానసిక ప్రశాంత తను పెంచుకోవాలి. ఆటంకాలు, వాగ్దానాలు నిలు పుకోవడంలో ఇబ్బందులు, వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలుచేస్తారు. వారాంతంలో అధిక ఖర్చులు నియంత్రణ అవసరం కుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు. విద్యార్థులు విద్య మీద దృష్టి సారించాలి. సంతానము అభివృద్ధి కొరకు, ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ప్రణాళికలు.

## వృశ్చిక రాశి



**విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో స్థిరాస్తుల సంబంధ విషయాలు తగిన జాగ్రత్తలు అవసరం. మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, జీవిత భాగస్వామిసహకరిస్తారు. ప్రతి విషయంలో, బంధుమిత్రులతో మాట్లాడేటప్పుడు ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలుపెడతారు. భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకో గలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు. రహస్య శత్రువుల విషయంలో జాగ్ర త్తలు అవసరం,. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలలో, ఆర్థిక విషయాలలో అనవసర వ్యక్తుల ప్రమేయాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేస్తారు. భాగస్వామి కుటుంబ సభ్యులతో అభిప్రాయ బేధాలుకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలను అధిగమించాలి అన్న విధానాల్లో శ్రద్ధ తీసుకుంటారు.

## ధనస్సు రాశి



**మూలా 1,2,3,4 పాదములు - పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము**

వారం ప్రారంభంలో వ్యయ చంద్రసంచారం ఫలితములు గమనించగాముఖ్యంగాఆర్థిక ఖర్చులు నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేస్తారు, సామర్థ్యం పెరుగుతుంది. తోబుట్టులతో, భాగస్వామితో అనవసర అపార్థములు తగ్గుతాయి మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, సంతాన ఆరోగ్య సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంటాయి. వృత్తిపరమై న ప్రయాణములు. జీవిత భాగస్వామితోను వారియొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్నచిన్నవిషయాలకి కలహములు, అపార్థములు ఏర్పడే అవకాశం ఉన్న రిత్య జాగ్రత్తలు అవసరం. ప్రయాణములు చేయునప్పుడు, ముఖ్యంగా డ్రైవింగ్ సందర్భాలలో జాగ్రత్త అవసరము

## మకరరాశి



**ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు**

వారం ప్రారంభంలో లాభ చంద్ర సంచారము చే ఫలితాంశములను గమనించగా ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. సృజనాత్మకత పెరుగుతుంది, షాపింగులు విం దు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. ఎదురు చూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు సంతానముతో అనుబంధము అనుకూలత, సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. వారం మధ్యలో కుటుంబ సభ్యులతో వాగ్వాదములకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. అనవసర ఖర్చులు, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యము తగదు, వారం చివరిలో, ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి

## కుంభ రాశి



**ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో దశమ చంద్రసంచారం. కోపాన్నిపౌరుషాన్ని నియంత్రించుకోవాలి. వృత్తికి సంబంధమైన విషయాలలో ఆకస్మిక ఖర్చులు, ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు. తల్లి ఆరోగ్యం సామాన్యము ఉంటుంది. గృహవాతావరణం, వాహన సంబంధ విషయాలు కొంత అసౌకర్యంగా ఉంటుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో సామాన్య ఫలితాలు. నూతన వాహనాలు, గృహములు సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టు వులు, స్నేహితులు సహకారం కూడా అందుకుంటారు

## మీన రాశి



**పూర్వాభాద్ర 4వ పాదము - ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభం నవమ చంద్రుడు ఫలితాంశములు గమనించగా బాధ్యతలు పెరుగుతాయి. ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. అలవాట్లకి కూడ దూరం మంచిది అనవసరమైన ఖర్చు. ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచి తూచి వ్యవహరించాలి గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. మాటలు విషయంలో కుటుంబ వ్యవహారా లలో,ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com





మౌని రాయ్